జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

స్టేట్ రౌండప్
STATE ROUNDUP

బుధవారం | 03 | సెప్టెంబర్ | 2025 | పేజీలు: 13





2

గణపయ్య ఆశీస్సులు

## ప్రతి ఒక్కరిపై ఉండాలి

**శంషాబాద్ మండలం పెద్ద షాపూర్,మైలార్దేవుపల్లి డివిజన్ బాబుల్ రెడ్డి నగర్, హౌసింగ్ బోర్డ్ కాలనీ, టిఎన్జిఓస్ కాలనీలలో పూజలు**

పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, శంషాబాద్ మాజీ జెడ్పిటిసి నీరటీ తన్వీరాజ్



# కెసిఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర

## కెసిఆర్‌ను అరెస్టు చేసేందుకే సిబిఐ ఎంక్వయిరీ

**పాలన చేతకాకపోతే సీఎం రేవంత్ రెడ్డి దిగిపో**

**డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి**

**బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన ధర్నా, సీఎం దిష్టిబొమ్మ దహనానికి యత్నం**

**బిఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేసిన పోలీసులు**



**చేవెళ్ల సెప్టెంబర్ 02(ప్రజా జ్యోతి):** మాజీ సీఎం కెసిఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం కాలేశ్వరం పేరుతో కుట్ర చేస్తున్నారని డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి మండి పడ్డారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి కాలేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ చేస్తున్న కుట్రలకు నిరసనగా ధర్నాలు, రాస్తారోకో, ఆందోళనలు చేయాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో మంగళవారం మండల పార్టీ అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్ అధ్యక్షతన డీసీఎంఎస్ చైర్మన్ పట్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు కార్యకర్తలతో కలిసి పట్టణ కేంద్రంలో ధర్నా, సీఎం దిష్టిబొమ్మ దహన కార్యక్రమం నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనానికి బిఆర్ఎస్ శ్రేణులు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ధర్నా నేపథ్యంలో బీజాపూర్ జాతీయ రహదారిపై కాసేపు ఉద్రిక్తత చోటుచేసుకుంది. సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. నిరసన తెలుపుతున్న బిఆర్ఎస్ నేతలను కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ... కెసిఆర్ పోరాట ఫలితమే నేటి తెలంగాణ ..మిగతా 2లో

కాళేశ్వరంపైన వేసిన గోష్ కమిషన్‌పైన అగ్నిజ్వాలలై

## భగ్గుమన్న మహేశ్వరం నియోజకవర్గం గులాబీ దండు

కెసిఆర్‌ని బద్నామ్ చేసేందుకు కాళేశ్వరం పై కుట్ర

బాలాపూర్ చౌరస్తాలో నిరసన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



**మహేశ్వరం, సెప్టెంబర్ 02,(ప్రజా జ్యోతి):** కెసిఆర్ ని బద్నామ్ చేసేందుకు కాళేశ్వరం పైన వేసిన గోష్ కమిషన్ పైన అగ్నిజ్వాలలై భగ్గుమన్న మహేశ్వరం నియోజకవర్గం గులాబీ దండు మహేశ్వరం నియోజక వర్గం పరిధిలోని ..మిగతా 2లో

తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తీసుకున్న

## నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 02 (ప్రజా జ్యోతి) :** ఇటీవల బిఆర్ఎస్ పార్టీ పై కవిత చేసిన ఆరోపణలకు చర్యలు తీసుకుంటూ బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ కవితను ఆ పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. క్రమశిక్షణ తప్పి ఎవరైనా పార్టీపై ఇటువంటి ఆరోపణలు చేస్తే కన్న కూతురని కూడా చూడకుండా చర్యలు తీసుకోవడం కేవలం అది కెసిఆర్ కే చెల్లుతుందని, ఈ నిర్ణయం వల్ల పార్టీలో కార్యకర్తలకు ఇంకా బలం ఇచ్చినట్లు అయిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలు ,కుతంత్రాలు పన్ని ఆనందం పొందాలన్నా అది అసాధ్యమని, తెలంగాణ ప్రజల జీవనాడి కాలేశ్వరం ప్రాజెక్టుపై ఎన్నో కుట్రలు ..మిగతా 2లో

## కెసిఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర



**మొదటి పేజీ తరువాయి...**

రాష్ట్రమని అన్నారు. రాష్ట్రానికి సాగు, తాగునీరు అందించిన ఉద్యమనేత తెలంగాణ ప్రధాత రాష్ట్ర మాజీ సిఎం కెసిఆర్ ను అరెస్టు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చలేక రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన విఫలం అయిందన్నారు. బిఆర్ఎస్ పార్టీని ఇరకటంలో పెట్టాలని 14 సంవత్సరాలు పోరాడి రాష్ట్రం సాధించిన కెసిఆర్ పై కుట్రపూరితంగా కేసులు పెడుతున్నారని చెప్పుకొచ్చారు. సిఎం రేవంత్ రెడ్డికి పాలన చేతకాకపోతే దిగిపోవాలన్నారు. మండల పార్టీ అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్ మాట్లాడుతూ... కాలేశ్వరం ప్రాజెక్టుతో వ్యవసాయ సాగునీరు అందించిన కేసీఆర్ ను బిఆర్ఎస్ పార్టీని ఎదుర్కోలేకే సిబిఐ ఎంక్వాయిరీ పెట్టారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఉద్యమ పార్టీ ప్రజల తరఫున పోరాడుతూనే ఉంటుందన్నారు. ఎన్నికలు ఏవైనా ప్రజల ఆశీస్సులతో చట్టబద్ధంగా గెలిచి అధికారం తిరిగి చేపడతామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దేశమొల్ల ఆంజనేయులు, బిఆర్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు వంగ శ్రీధర్ రెడ్డి, వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు శేరి శివారెడ్డి, వనం మహేందర్ రెడ్డి, మాధవ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు రామా గౌడ్, చందు, కసిరే వెంకటేష్, మాజీ సర్పంచ్ లు మల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నరహరి రెడ్డి, అంజన్ గౌడ్, జంగారెడ్డి, రాజు, మాజీ ఎంపీటీసీలు సత్యనారాయణ చారి, ఎల్లన్న, దండు సత్యం, గోనె కరుణాకర్ రెడ్డి, శేరి రాజు, ఆరిఫ్ మియా, మాణిక్య రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బ్యాగరి నర్సింలు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వెంకటేష్, శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శి ఉరడి రాంప్రసాద్, మహేందర్, విట్టలయ్య, పలుగుట్ట శ్రీనివాస్ రెడ్డి, శ్యామ్ రావు, కృష్ణ, మంగలి వెంకటేష్, భాస్కర్ రెడ్డి, మహమ్మద్ ఆసిఫ్, పూలపల్లి పృథ్వి, భాస్కర్, మహేందర్, వీరా శంకర్, పాండు గౌడ్, ముకరం రాజు, శేఖర్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం



**మొదటి పేజీ తరువాయి...**

ఎన్నో ఇబ్బందులు పాలు చేద్దామని చూస్తున్న అంతిమంగా న్యాయమే గెలుస్తుందని అన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు వల్ల తెలంగాణ ప్రజలు జీవన గతి మారిందని ఎక్కడైనా సమస్య వస్తే దాన్ని పరిష్కరించవచ్చు కానీ, దాన్నే బూచిగా చూపిస్తూ ప్రాజెక్ట్ అంతా నాశనం అయిపోయిందని ప్రచారం చేయడం ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ నాటకాలిక ప్రజలు నమ్మరని ఎద్దేవా చేశారు. కెసిఆర్ కి 60 లక్షల మంది కార్యకర్తలు, బిడ్డలు ఉన్నారని, బిఆర్ఎస్ పార్టీ రాబోయే అన్ని ఎన్నికల్లో విజయం సాధిస్తుందని తెలిపారు.

# కాళేశ్వరంపైన వేసిన గోష్ కమిషన్‌పైన అగ్నిజ్వాలలై భగ్గుమన్న మహేశ్వరం నియోజకవర్గం గులాబీ దండు

**మొదటి పేజీ తరువాయి...**

మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ చౌరస్తాలో మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిరసన ధర్నా కార్యక్రమాలు నిర్వహించారు. నల్ల బ్యాడ్జీలతో, నల్ల జెండాలతో ధర్నా, నిరసన తెలియజేస్తూ కాలేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలు పూర్తిగా కక్ష సాధింపు రాజకీయాలు అని అగ్ని జ్వాలలై భగ్గుమన్న గులాబీ దండు సీఎం డౌన్ డౌన్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్ పై కేసుల సిగ్గు సిగ్గు వాడెవడు వీడెవడు కెసిఆర్ కు అడ్డెవడు ,ప్రాజెక్టులు కట్టిన కేసీఆర్ పై కేసుల సిగ్గు సిగ్గు కాంగ్రెస్, బిజెపి కుట్రలు నశించాలి నశించాలి అంటూ నిరసన నినాదాలు తో బాలాపూర్ చౌరస్తా గులాబీ శ్రేణుల ఆగ్రహ జ్వాలల నిరసనలతో దద్దరిల్లిపోయినది. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ

కాళేశ్వరం ప్రాజెక్టును బీడు భూమిలో నీళ్లు పారేలా చేసిన అపర భగీరథుడు కేసీఆర్ అని ప్రశంసించారు. నిరసనలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు,.. కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని కుట్రపూరితంగా కేసీఆర్ మీద తప్పుడు ఆరోపణలు చేస్తోందని సబితా ఇంద్రారెడ్డి గారు విమర్శించారు. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన కాళేశ్వరం ప్రాజెక్టుపై లేనిపోని కథలు సృష్టించి, కమిషన్ పేరుతో కేసీఆర్ ప్రతిష్టను దెబ్బతీయాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని అన్నారు. కాళేశ్వరం ద్వారా లక్షల ఎకరాలకు నీరందించిన ఘనత కేసీఆర్ ది



అని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం వేసింది పియు ఘోష్ కమిషన్ కాదు పీసీసీ కమిషన్ అని సబితా ఇంద్రా రెడ్డి గారు ఎద్దేవా చేశారు. జూదములో కౌరవులు గెలిచారు, కానీ యుద్ధంలో పాండవులు గెలిచారు. కెసీఆర్ మీద ఎన్ని ఎంక్వైరీలు పెట్టినా చివరికి న్యాయమే గెలుస్తుంది అని అన్నారు. కాళేశ్వరం అంటే మేడిగడ్డ ఒక్కటే అన్నట్లు కాంగ్రెస్ నాయకులు వ్యవహరిస్తున్న తీరు వారి తెలివి లేని తనానికి నిదర్శనమని తెలియజేస్తూ ,.. వారు తెలుసుకోవాల్సిన విషయం ఏమిటంటే, కాళేశ్వరం అంటే 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్ స్టేషన్ లు, 21 పంప్ హౌజులు, 203 కిలోమీటర్ల సొరంగాలు, 1,531 కిలోమీటర్ల గ్రావిటి కెనాల్, 98 కిలోమీటర్ల ప్రెజర్ మెయిన్స్, 141 టిఎంసీల స్టోరేజ్ కెపాసిటీ, 530 మీటర్ల ఎత్తుకు లిఫ్ట్, 240 టిఎంసీల వీటన్నింటి సమాహారం కాళేశ్వరం అని తెలుసుకోవాలని అన్నారు. కాలేశ్వరంపై కాంగ్రెస్, బిజెపిల నాటకాలను ప్రజలు గమనిస్తున్నారు. వారికి ప్రజలే సరైన బుద్ధి చెబుతారు అని అన్నారు కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసి దండగా అనుకున్న వ్యవసాయాన్ని పండుగగా మార్చిన అపర భగీరథుడు, తెలంగాణ రాష్ట్ర సాధకులు కెసిఆర్ గారు అని కొనియాడారు. పూర్తికాని ప్రాజెక్టులతో తెలంగాణ రైతాంగం అవస్థలు పడుతుంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల కాలంలోనే కాళేశ్వరం వంటి భారీ ప్రాజెక్టులను నిర్మించిన కెసిఆర్ గారి ప్రతిష్టను దెబ్బతీసేందుకు, తెలంగాణకు శ్రీరామరక్షగా ఉన్న బిఆర్ఎస్ పార్టీని బద్నాం చేసేందుకే ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్, అటు కేంద్రంలోని బిజెపి పార్టీలు దొంగ నాటకాలాడుతున్నాయి అని అన్నారు. పిసి గోష్ కమిషన్ నివేదికలో కేవలం కాంగ్రెస్ బీజేపీ పార్టీలకు చెందిన మంత్రులు, నాయకులు మాట్లాడిన మాటలే ఉంటాయని, ఇదంతా ఒక బోగస్ కమిషన్ మాత్రమేనని అన్నారు. సబితా ఇంద్రారెడ్డి వారి సందేశాన్ని ముగిస్తూ కాంగ్రెస్ బీజేపీ లకు సమాధి కట్టే మరో తెలంగాణ ఉద్యమం మొదలు కాబోతున్నది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ శ్రీధర్, చిలకమర్రి నరసింహ, మురుకుంట్ల అరవింద్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్, పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# గణపయ్య ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**శంషాబాద్ మండలం పెద్ద షాపూర్,మైలార్దేవుపల్లి డివిజన్ బాబుల్ రెడ్డి నగర్, హౌసింగ్ బోర్డ్ కాలనీ, టిఎన్జిఎస్ కాలనీలలో పూజలు**

**పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, శంషాబాద్ మాజీ జెడ్పీటిసి నీరటీ తన్వీరాజ్**



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 02 (ప్రజా జ్యోతి):** గణపయ్య ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్ద షాపూర్, రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్లోని బాబుల్ రెడ్డి నగర్, హౌసింగ్ బోర్డ్ కాలనీ, టిఎన్జిఎస్ కాలనీ ఏర్పాటు చేసిన వినాయక మండపాలలో శంషాబాద్ మండలం మాజీ జడ్పిటిసి నీరటీ తన్వీరాజ్, స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆ గణనాధునికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వినాయక మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వడ్డించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితాల్లో విఘ్నాన తొలగించి అందరికీ ఐశ్వర్యం ఆరోగ్యం ప్రసాదించాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. వాడవాడల వెలసిన గణేష్ మండపాలలో భక్తులతో పూజలు నిర్వహించుకోవాలని కోరారు. గణపతి నవరాత్రుల సందర్భంగా అన్నీ మండపాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంబంధిత అధికారులు చూడాలన్నారు. ఈ సంవత్సరం వినాయక మండపాలకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పిస్తుందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్పష్టం చేశారు. విఘ్నాలను తొలగించే విగ్నేశ్వరుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో నాయకులు గణేష్ గుప్తా,నీరటీ రాజు ముదిరాజ్, కోటేశ్వర్ గౌడ్, మహేందర్ ముదిరాజ్, ఉదయ్,దండు ఇస్తారి, మోహన్ నాయక్, శ్రీకాంత్ గౌడ్, ప్రభాకర్ యాదవ్, నీళ్ల శ్రీధర్ గౌడ్, కపిల్, ప్రేమ్ గౌడ్, ధనుంజయ్, కాలనీ అసోసియేషన్ నాయకులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జయప్రకాష్ నగర్ కాలనీలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం

### జయప్రకాష్ నగర్ కాలనీ అధ్యక్షుడు సముద్రాల సుధాకర్ ఆధ్వర్యంలో కార్యక్రమం





**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 02 (ప్రజా జ్యోతి)** అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పరిధిలోని కుంట్లూరు జయప్రకాష్ నగర్ కాలనీలో కాలనీ అధ్యక్షులు సముద్రాల సుధాకర్ ఆధ్వర్యంలో గణేష్ మండపంలో గణపయ్యను నెలకొల్పడం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం గణేష్ మండపం వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ తాజా మాజీ వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణ విజయ శేఖర్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్ గ్యారాల శ్రీనివాస్ విచ్చేసి అధ్యక్షులు సముద్రాల సుధాకర్ తో కలిసి అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీలోని భక్తులే కాకుండా పరిసర ప్రాంతాల భక్తులు ఇక్కడకు విచ్చేసి గణపయ్యకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ దేవతలలో తొలి పూజలు అందుకునే దైవం గణపయ్యా అని, మనం చేపట్టే ప్రతి కార్యక్రమం నిర్విఘ్నంగా పూర్తి కావాలంటే గణపయ్య ఆశీస్సులు తప్పకుండా ఉండాలన్నారు. నేడు ఇక్కడ గణేష్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి కాలనీలోని ప్రతి ఒక్కరు స్వామి వారిని దర్శించుకుని ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సముద్రాల సుధాకర్ ను అభినందించారు. ఆ గణపయ్య ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి సుఖశాంతులతో జీవించాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సముద్రాల సుధాకర్ వైస్ చైర్ పర్సన్ చామ విజయ్ శేఖర్ రెడ్డి, గ్యారాల శ్రీనివాస్ ను శాలువాతో ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం సముద్రాల సుధాకర్ మాట్లాడుతూ అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి భక్తులు భారీగా తరలి రావడం సంతోషంగా ఉందన్నారు. పండుగలు ప్రజల మధ్య అనుబంధాలను ఆప్యాయతలను పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు రాళ్ల. శివరామ చారి, గౌరవ సలహాదారులు సయ్యద్ భాష, అంబదాసు శ్రీను, రవీందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్, జనరల్ సెక్రెటరీ నిరంజన్ వలి, ట్రెజర్ డాక్టర్ కిరణ్, దేవాలయ అధ్యక్షులు బాబూరావు, దేవాలయ జనరల్ సెక్రెటరీ రాజేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ ఘన నివాళులు

**తాండూర్ సెప్టెంబర్ 2ప్రజా జ్యోతి :-**

వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల కేంద్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతిని కార్యకర్తల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పి. మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నో మరపురాని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ఆయన వర్ధంతి పేద ప్రజలకు పండ్లను పంపిణీ చేయడంతో ఆయన ఆత్మకు శాంతి చేకూరుతుందన్నారు. రైతు రుణ మాఫీ, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, పించన్లు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్, ప్రమాదంలో ఉన్న



అందరికీ ఉచిత సేవలు అందించడం కోసం 108 అంబులెన్స్, ఆరోగ్య శ్రీ వంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. అదేవిదంగా టి.పి.సి.సి. మైనార్టీ డిపార్ట్మెంట్ రాష్ట కన్వీనర్ యం.డి.రియాజ్ మాట్లాడుతూ వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే పెద్దేముల్ ప్రభుత్వా జూనియర్ కళాశాలకు సొంత భవనం నిర్మించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తట్టే పల్లి పిఏసిఎస్ డైరెక్టర్ ఉప్పరీ మల్లేషం, ఎఫ్ఏసి ఎస్ డైరక్టర్ కోహిర్ రవిశంకర్, ఇందిరమ్మ కమిటి సభ్యులు శోభారాణి,సారా విద్యాసాగర్, సయ్యద్ షబ్బీర్, బీసీ సెల్ మండల అద్యక్షుడు వెంకటయ్య, కోటపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ పడగల బుజ్జమ్మ, యస్.టి.సెల్ మండల అద్యక్షుడు నారయణ, కాంగ్రెస్ ఎ బ్లాక్ కార్యదర్శి సయ్యద్ మినాజ్, కోళ్ళ గోపాల్,పడగల రాజు,ఎర్ర రవి, ఎర్ర వెంకటేష్, పయాజ్,గాజుల ఇబ్రహీం,నాగిరెడ్డి జమల్,ముక్తార్, తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నాలను తొలగించే ఆది దేవుడు గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలి

### తల్లిదండ్రులే విశ్వరూపమని తెలియజేసిన వినాయకుడు

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 02 (ప్రజా జ్యోతి) :**

గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేరి సతీష్ రెడ్డి ఆహ్వానం మేరకు కెపిహెచ్బి కాలనీలోని వి ఎం రంగా యూత్ వినాయక ఉత్సవ కమిటీ, అంబటి రాంబాబు ఆహ్వానం మేరకు గౌతమ్ నగర్ లోని గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారిని కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ భారతీయుల ముఖ్య పండుగలలో వినాయక చవితి ఒకటని తల్లి రక్షణకు ప్రాణమిచ్చి, మాతృ వాక్పరిపాలన కొడుకుగా నిలిచి, తల్లిదండ్రులే విశ్వరూపమని తెలియజేసిన ‘ వినాయకుడు ‘ పూజనీయుడు. వినాయకుని ఆశీస్సులుంటే ప్రతికార్యం విజయవంతం అవుతుందన్నారు. ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరిపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, గొట్టిముక్కల జస్వంత్ రావు, మేకల మైకేల్, డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, మొయినుద్దీన్, రేష్మా, ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, డైరెక్టర్ ఫణింద్ర, అప్పారావు, రంగస్వామి, వనజ, యమున, వాణి, ప్రణతి, శంకర్ నాయక్, జగన్, గురు, శివకుమార్, ప్రశాంత్, నవదీప్, రామ్, నవీన్, కార్తీక్, పరం, శ్రవణ్, నందు, నిఖిల్ స్థానిక నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సీనియర్ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే టిఆర్ఆర్



**పరిగి, సెప్టెంబర్ 02 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దస్తగిరి పటేల్ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న పరిగి ఎమ్మెల్యే అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి మంగళవారం ఆసుపత్రికి వెళ్లి దస్తగిరి పటేల్ ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన దస్తగిరి పటేల్ గారికి ధైర్యం చెప్పి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం మెరుగైన వైద్యం అందేలా చూడాలని సంబంధిత వైద్యులకు సూచించారు.

# లోంక సప్తముఖ శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకున్న బిజేపి నాయకులు



**పరిగి, సెప్టెంబర్ 02 (ప్రజాజ్యోతి) :** పరిగి మండల బీజేపీ అధ్యక్షురాలు అనసూయ శ్యాంసుందర్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రవాస్ యోజన పల్లె పల్లెకు బిజెపి కార్యక్రమంలో భాగంగా శ్రీ లోంక సప్తముఖ శ్రీ ఆంజనేయస్వామి ని బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ శ్రీ మారుతీ కిరణ్ బూనేటి తోపాటు పరిగి మండల నాయకులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కేశవులు, పరిగి అసెంబ్లీ కన్వీనర్ ఉగ్ర నరసింహ, పరిగి మండల ప్రధాన కార్యదర్శులు రమేష్, వీరేష్, ఉపాధ్యక్షులు నారాయణ, బిజెపి నాయకులు రామ్ రెడ్డి, ఆంజనేయులు, కె మల్లేష్, రవి , భీమయ్య, తిరుపతి, శివ, హరీశ్వర్ రెడ్డి, నవీన్, అనిల్, మణికంఠ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# వార్డుల వారిగా గ్రామపంచాయతీలలో ఓటరు జాబితా ప్రదర్శన



**కొడంగల్ సెప్టెంబర్ 02 ప్రజా జ్యోతి న్యూస్ :** మంగళవారం కొడంగల్ మండల ఎంపీడీవో ఉషశ్రీ విలేకరులతో మాట్లాడుతూ వార్డుల వారీగా గ్రామపంచాయతీలలో తుది ఓటర్ల జాబితా తయారుచేసి పంచాయితీలలో ఏర్పాటు చేయడం జరిగిందని మండలంలోని 25 గ్రామపంచాయతీలతో పాటు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 222 వార్డుల వారిగా 32205 మంది ఓటర్ల తుది జాబితాను ప్రదర్శించడం జరుగుతోందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీ ఓ జైపాల్, సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొడంగల్ నూతన ఎమ్మార్వో దీపక్ శ్యామ్ సన్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్



కొడంగల్ సెప్టెంబర్ 02 ప్రజా జ్యోతి న్యూస్ ::మంగళవారం కొడంగల్ మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తు కొడంగల్ ఎమ్మార్వోగా బాధ్యతలు చేపట్టిన ఎమ్మార్వో శ్యామ్ సన్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎరన్ పల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ కార్యాలయానికి వచ్చిన పేద,ధనిక అనే తేడా లేకుండా అందరికీ న్యాయంగా విధులు నిర్వహించాలని ఎటువంటి అక్రమాలకు తావు ఇవ్వకుండా రాజకీయాలకు అతీతంగా పనిచేయాలని తద్వారా ప్రజలకు ప్రభుత్వ యంత్రాంగంపై నమ్మకం ఏర్పడి మీపై గౌరవం పెరుగుతు ందని తద్వారా సమ సమాజ నిర్మాణం జరుగుతుందని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో 19 సర్వే నెంబర్ రైతు అగ్గనూరు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వోను సన్మానించిన బిజెపి నాయకులు




కొడంగల్ సెప్టెంబర్ 02 ప్రజా జ్యోతి న్యూస్ ::మంగళ వారం భారతీయ జనతా పార్టీ నాయకులు మోహన్ రావు యాదవ్ , కృష్ణ యాదవ్, గంటి సర్వేశ్ , కరాటే శ్రీనివాస్ తదితర నాయకులతో కలిసి నూతన ఎమ్మార్వో గా బాధ్యతలు చేపట్టిన దీపక్ శ్యాంసన్ కు శాలువాతో ఘన సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మైనార్టీ అధ్యక్షులు సలావుద్దీన్,





ధారూర్ సెప్టెంబర్ 02( ప్రజా జ్యోతి) హైదరాబాద్ లోని ఫాతె నగర్ డివిజన్ లో వినాయకుడికి ఫాతెనగర్ మైనార్టీ అధ్యక్షులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని నాగసముందర్ గ్రామానికి చెందిన మహమ్మద్ సలావుద్దీన్ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఆయన వెంబడి గోటిముకుల పద్మారావు,అంబాటి బాబురావు,సతీష్ కుమార్, జగన్,గురుదేవ్,హరీష్ కుమార్,పాల్గొన్నారు.

## ఘనంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి

# పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



### కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

కూకట్ పల్లి, సెప్టెంబర్ 02 (ప్రజా జ్యోతి) : కూకట్ పల్లి నియోజకవర్గం, కేపీహెచ్బి ఐదవ ఫేజ్ లోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనహృదయ నేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి నేమూరి శంకర్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రాధారాం రాజలింగం, తెలంగాణ రాష్ట్ర మహిళా చైర్పర్సన్ మండపాక కావ్య, జనసేన కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమకుమార్ హాజరై కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ కి శుభాకాంక్షలు తెలియచేశారు.

ఈ సందర్భంగా ప్రేమకుమార్ మాట్లాడుతూ:"మన నాయకుడు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు కేవలం సంబరాలకే పరిమితం కాకుండా, సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాల రూపంలో జరుపుకోవడం చాలా గొప్ప విషయమన్నారు.

జనసేన పార్టీ ఎప్పుడూ ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుంటుందని తెలిపారు.ఈ వేడుకలో జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు, కార్యకర్తలు, అభిమానులు స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అన్నదాతలకు సాగు కోసం నీరందించిన అపరాభగీరథుడు వైయస్ఆర్

### సంక్షేమం, అభివృద్ధి పనులతో ప్రజా రంజక పాలనా అందించిన గొప్పపరిపాలనాదక్షుడు వైయస్ఆర్

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



కూకట్ పల్లి, సెప్టెంబర్ 02 (ప్రజా జ్యోతి) : దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి రెడ్డి వర్ధంతిని పురస్కరిం చుకొని కెపిహెచ్బి టెంపుల్ బస్టాప్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేరి సతీష్ రెడ్డి, వైయస్ఆర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైయస్సార్ వర్ధంతి వేడుకలకు టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ముఖ్య అతిథిగా హాజరై వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన గొప్ప నాయకుడు వైయస్సార్ అని అన్నారు. 108,104 అంబులెన్స్, ఆరోగ్యశ్రీ పథకం ప్రవేశపెట్టి అన్ని వర్గాల ప్రజలకు వైద్యాన్ని చేరువ చేశారని కొనియాడారు. రైతులు ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ, ఉచిత కరెంట్ అందించి రైతు బాంధవుడు ఆయారని, విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టి బడుగు, బలహీన వర్గాల కుటుంబాల్లో విద్య కుసుమాలు విరబూసేలా చేశారని అన్నారు. వైయస్సార్ చూపిన స్ఫూర్తిదాయక మార్గాల్లోనే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వపాలన కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల జస్వంత్ రావు, మేకల మైకేల్, డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, రేష్మా, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, డైరెక్టర్ ఫణింద్ర, అప్పారావు, రంగస్వామి, వనజ, యమున, వాణి, ప్రణతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వైయస్ఆర్ అభిమానులు, మహిళలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇనోర్బిట్ మాల్ సైబరాబాద్‌లో క్రాస్వర్డ్ బుకథాన్, ఓనమ్ వేడుకలు



హైదరాబాద్, సెప్టెంబర్ 02 (ప్రజా జ్యోతి) :ఇనోర్బిట్ మాల్ సైబరాబాద్ ఈ సీజన్‌లో వరుస శక్తివంతమైన సంఘటనలు, అనుభవాలతో దుకాణ దారులను, కుటుంబాలను ఆహ్లాదపరచడానికి సిద్ధంగా ఉందని ఆ మాల్ ప్రతినిధి మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. మాల్, క్రాస్వర్డ్ సహకారంతో సెప్టెంబర్ 7 వరకు క్రాస్వర్డ్ బుకథాన్‌ను హోస్ట్ చేస్తోందన్నారు. విస్తృత శ్రేణి శైలులు, ఉత్తేజకరమైన డిస్కౌంట్లలో లక్షలకు పైగా శీర్షికలతో, ఇది అన్ని వయసుల పుస్తక ప్రియులకు అందుబాటులో ఉంటుందని అన్నారు. పండుగ ఉల్లాసానికి జోడించి, ఇనోర్బిట్ సైబరాబాద్ సెప్టెంబర్ 6, 7 తేదీలలో ఓనమ్‌ను ప్రత్యక్ష సాంస్కృతిక ప్రదర్శనలు, సాంప్రదాయ ప్రదర్శనల శ్రేణితో కేరళ యొక్క హార్వెస్ట్ ఫెస్టివల్ ను నిర్వహించనున్నట్లు చెప్పారు. సందర్శకులు చెండా మేలమ్ యొక్క రిథమిక్ బీట్స్, మోహినియట్టం యొక్క మనోహరమైన కదలికలు, కథకలి యొక్క గొప్పతనాన్ని, ఓంమ్ యొక్క సాంస్కృతిక గొప్పతనాన్ని అతిథులను ముంచెత్తుతున్న మనోహరమైన సంగీతం, పండుగ అలంకరణతో పాటు ఆనందించవచ్చని అన్నారు.సమకాలీన రూపకల్పనతో కలకాలం హస్తకళను మిళితం చేసే సున్నితమైన చక్కటి ఆభరణాల సేకరణలను అందించే ప్రీమియం డైమండ్ బ్రాండ్ ఆకేరా రాకతో మాల్ తన సమర్పణలను విస్తరిస్తూనే ఉందన్నారు. సందర్శకుల కోసం షాపింగ్, జీవనశైలి అనుభవాన్ని మరింత పెంచుతుందని, ఈ ఉత్తేజకరమైన సంఘటనలు, స్టోర్ లాంచ్‌లతో, ఇనోర్బిట్ సైబరాబాద్ షాపింగ్, వినోదం, వేడుకల కోసం వన్ స్టాప్ గమ్యస్థానంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# ప్రైవేటు బీమా కంపెనీకు ధీటుగా జీవిత బీమా రంగంలో ఎల్ఐసీ అగ్రగామి

**నాంపల్లి శాఖలో ఎల్ఐసీ 69వ వ్యవస్థాపక దినోత్సవ సంబరాలు**

**ఎస్ఐసీ సీబీ- 3 శాఖలో సీనియర్ ఉద్యోగులను సన్మానించిన సీనియర్ బ్రాంచ్ మేనేజర్(ఎస్.బి.ఎమ్) మహమ్మద్ అబ్దుల్ అజీమ్ తదితరులు**





**హైదరాబాద్, సెప్టెంబర్ 02 (ప్రజా జ్యోతి) :** జీవిత బీమా రంగంలో భారతీయ జీవిత బీమా సంస్థ(ఎల్.ఐ.సీ) ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిచిందని ఎస్ఐసీ నాంపల్లి సిటీ బ్రాంచ్-3 సీనియర్ బ్రాంచ్ మేనేజర్(ఎస్.బి.ఎమ్) మహమ్మద్ అబ్దుల్అజీమ్ పేర్కొన్నారు. ప్రపంచం ఎదుర్కొన్న విపత్కర పరిస్థితుల్లో కరోనా మహమ్మారికి బలైపోయిన వేలాది మంది పాలసీదారుల కుటుంబాలను ఆర్థికంగా అదుకుని అండగా నిలిచిన చరిత్ర ఒక్క ఎస్.బీ.ఐకే దక్కిందని ఈ సందర్భంగా ఆయన అభివర్ణించారు. ఎల్.ఐ.సి ఆఫ్ ఇండియా 69వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను నాంపల్లిలోని సిటీ బ్రాంచ్- 3 కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు ఎస్.బీ.ఎమ్ మహమ్మద్ అబ్దుల్ అజీమ్ జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎల్ఐసీ ఆఫ్ ఇండియా గత 69 సంవత్సరాలుగా నమ్మకమే పునాదిగా జీవితాంతం, జీవితానంతరం కూడా పాలసీదారుల సేవలో అనే సిద్ధాంతంతో పాలసీదారులకు మెరుగైన సేవలందిస్తూ వస్తోందని అన్నారు. గత ఇరవై సంవత్సరాలుగా ప్రైవేటు బీమా కంపెనీలతో కూడా పోటీ పడుతూ ప్రతీయేటా అత్యధిక మార్కెట్ షేర్ ను సాధిస్తూ తన నెంబర్ వన్ స్థానపు ఉనికిని చాటుకుంటూ వస్తోందన్నారు. ఈ సందర్భంగా సీనియర్ అధికారులు, ఉద్యోగులతో పాటు ఉత్తమ ఏజెంట్లను, పాలసీదారులను ఆయన సన్మానించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్(సేల్స్) శ్రీధర్, లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా డివిజనల్ ప్రతినిధి బేజాడి భాస్కర్, డెవెలప్మెంట్ అధికారులు శ్రీనివాస్ రావు, మమత, అధికారులు తిరుమలకుమారి, సురేష్ కుమార్, సుధ, చంద్రశేఖర్ రావు, ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్(ఐసిఇయు) సీబీ-3 అధ్యక్షురాలు కె.సరిత, కార్యదర్శి పి.ఎన్.దుర్గాప్రసాద్, ఉపాధ్యక్షులు ఆర్.కరుణాకర్, కోశాధికారి ఎమ్.బాలరంగయ్య, సుమతి, ఈసీ సభ్యులు బషీరుద్దీనాఖాన్, ఉమెన్స్ సబ్ కమిటీ సభ్యురాలు ఆర్.కవిత, ఉద్యోగులు, పాలసీదారులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థ ఎన్నికల్లో జడ్పిటిసి పోటీ చేయడానికి అవకాశం కల్పించండి

**శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమారుని కలిసిన వికారాబాద్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శంకరప్ప**



**బషీరాబాద్ సెప్టెంబర్ 2 ప్రజా జ్యోతి** స్థానిక సంస్థల ఎన్నికలో జడ్పిటిసి లేదాఎంపీపీ ఎస్సీ రిజర్వేషన్ వస్తే ఎన్నికల్లో పోటీ చేయడానికి అవకాశం కల్పించాలని తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ని వికారాబాద్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శంకరప్ప కలవడం జరిగింది. వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం అల్లాపూర్ గ్రామానికి చెందిన శంకరప్ప కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సంవత్సరాల నుంచి కష్టపడి పని చేయడం జరిగింది అవకాశం వస్తే స్థానిక సంస్థ ఎన్నికల్లో ఎస్సీ రిజర్వేషన్ వస్తే బషీరాబాద్ జడ్పిటిసి, లేదాఎంపీపీ పోటీ చేయడానికి కాంగ్రెస్ పార్టీ నుంచి అవకాశం ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు బషీరాబాద్ మండలంలో కాంగ్రెస్ పార్టీకి వివిధ కార్యక్రమాల్లో సేవ చేసినటువంటి వివరాలు స్పీకర్ కు అందజేయడం జరిగింది, ఇట్టి విషయంపై స్పీకర్ సానుకూలంగా స్పందించడం జరిగింది.

# ప్రగతి కాలనీ ఫేస్ టు లో అన్నదాన కార్యక్రమం



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 02 (ప్రజా జ్యోతి)** హయత్ నగర్ లోని ప్రగతి కాలనీ ఫేస్ టు లో అధ్యక్షులు ఎన్ వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో గణేష్ మండపంలో గణపయ్యను నెలకొల్పడం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం గణేష్ మండపం వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీలోని భక్తులే కాకుండా పరిసర ప్రాంతాల భక్తులు ఇక్కడకు విచ్చేసి గణపయ్యకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ దేవతలలో తొలి పూజలు అందుకునే దైవం గణపయ్యా అని, మనం చేపట్టే ప్రతి కార్యక్రమం నిర్విఘ్నంగా పూర్తి కావాలంటే గణపయ్య ఆశీస్సులు తప్పకుండా ఉండాలన్నారు. ఆ గణపయ్య ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి సుఖశాంతులతో జీవించాలని వారు ఆకాంక్షిం చారు. అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి భక్తులు భారీగా తరలి రావడం సంతోషంగా ఉందన్నారు. పండుగలు ప్రజల మధ్య అనుబంధాలను ఆప్యాయతలను పెంపొందిసాయన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ గౌరవ అధ్యక్షులు ఎస్.మురళీధర్, ఉపాధ్యక్షులు మహేందర్, జనరల్ సెక్రెటరీ ఎస్ బిక్షం, హరిబాబు, ఓబుల్ రెడ్డి, గండి, సోను, ప్రభాకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం విచారణను సీబీఐకి అప్పజెప్పడం కాంగ్రెస్ ప్రభుత్వ లోపమే



**సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటం పదిలం**



**మేడ్చల్, సెప్టెంబర్ 2 ( ప్రజా జ్యోతి):** కాళేశ్వరం కేసు విచారణను సీబీఐకి అప్పగించడాన్ని వ్యతికేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి పిలుపు మేరకు మేడ్చల్ పట్టణంలోని జాతీయ రహదారిపై బీఆర్ఎస్ నాయకులు మంగళవారం రాస్తారోకో చేశారు. డౌన్ డౌన్ రేవంత్ రెడ్డి, వద్దురా నాయన కాంగ్రెస్ పాలన, గణపతిబప్ప మోరియా రేవంత్ రెడ్డి చోరియా, ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం దొంగల రాజ్యం, దోపిడి రాజ్యం అంటూ నినాదాలు చేస్తూ అంబేత్కర్ విగ్రహం నుండి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. వివేకానంద విగ్రహం వద్ద సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసే సందర్భంలో పోలీసులు రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని లాక్కునే సందర్భంలో నాయకులకు పోలీసులకు మధ్య తోపులాట నెలకొంది. ఈ సందర్భంగా మేడ్చల్ మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధిని మరిచి రాష్ట్రం తీసుకొచ్చిన కెసిఆర్ పైన ఆరోపణలు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం కాలేశ్వరం ప్రాజెక్ట కడితే అది అభివృద్ధి చేయడం మరచి అవకతవకలు జరిగాయని ఆరోపించడం తగదన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టుపై విచారణను కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐకి అప్పజెప్పడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం అని తెలిపారు. కెసిఆర్ పై ఎన్ని కుట్రలు పన్నినా, ఎన్ని కేసులు పెట్టినా కడిగిన ఆణిముత్యంలా బయటికి వస్తారని చెప్పారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీఆర్ఎస్, కెసిఆర్ ల జపం మాని రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మేడ్చల్ ఉమ్మడి మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, సీరియల్ నాయకులు మద్దుల శ్రీనివాస్ రెడ్డి, వీర్లపల్లి రాజమల్లారెడ్డి, జగన్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్లు సద్ది సురేష్ రెడ్డి, రణదీప్ రెడ్డి, కౌన్సిలర్లు బేరి బాలరాజు, అమరం హేమంత్ రెడ్డి, సందీప్ గౌడ్, తుడం గణేష్, నాయకులు నడికొప్పు నాగరాజు, హరత్ రెడ్డి, మండల రవికుమార్, యూనిస్ పాషా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గణాధ్యక్షునికి ఘనంగా పూజలు నిర్వహించిన రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 02 (ప్రజా జ్యోతి) :**శేర్లింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకునికి రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సోమవారం రాత్రి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమానికి గొట్టుముక్కుల పెద్ద భాస్కర రావు ముఖ్యఅతిథిగా హాజరై వినాయక మహారాజుకు పూలమాలవేసి స్వామివారిని సేవించుకున్నారు. ఈ కార్యక్రమంలో రామారావు, జి ప్రసాద్, సుధాకర్, వెంకటేశ్వరరావు, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాసరావు, గణేష్, యూత్ కమిటీ సభ్యులు అశ్విత్, నందు, రిత్విక్, అనిల్, భార్గవ్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోంది

**టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ బండి రమేష్**



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 02 (ప్రజా జ్యోతి) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని బాలానగర్, కూకట్ పల్లి మండలాల్లో సుమారు 163 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ. కోటి 63 లక్షల 18 వేల 908లు విలువగల చెక్కులను ఆయన మంగళవారం రోజున ఆయా మండల కార్యాలయాల్లో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ కార్యక్రమాలు అందుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

**: బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 2(ప్రజా జ్యోతి)** గత కొద్దిరోజులుగా బిఆర్ఎస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను అయోమయానికి గురిచేస్తూ ఎమ్మెల్సీ కవిత చేసే పనుల వలన పార్టీకి నష్టం జరుగుతుందని గుర్తించి, పార్టీకి నష్టం కలిగించే వ్యక్తి ఎవరినైనా ఉపేక్షించేది లేదని కవిత సస్పెండ్ చేస్తూ బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. బీఆర్ఎస్ అంటే నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఇంటి పార్టీ, 60 లక్షల మంది సైనికులు, నాయకులు, కార్యకర్తలు ఉన్న సైన్యం. కేసీఆర్ గతంలోనే చెప్పారు తప్పు చేస్తే కుటుంబ సభ్యులనైనా సహించమని చెప్పారు. కన్నకూతురు కంటే కూడా కష్టం లో పార్టీకి అండగా ఉన్న కార్యకర్తల భవిష్యత్తు ముఖ్యమని తీసుకున్న నిర్ణయం హర్షించదగ్గ విషయం. పార్టీ కంటే ఎవరు పెద్ద వారు కాదనే విషయం ఈ నిర్ణయంతో స్పష్టమైంది.ఆనాడు తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణ త్యాగానికి సిద్ధపడ్డారు, పార్టీ కోసం కన్న బిడ్డను కూడా వదులుకున్న గొప్ప నాయకుడు కేసీఆర్

# బడే బాయ్ చోటే బాయ్ ఏక్ హే

# గోష్ కమిషన్ ఫేక్ హై

**కాళేశ్వరంపై కాంగ్రెస్ కు కడుపు మంట,**

**కాళేశ్వరంపై కాంగ్రెస్ కుట్రలు వెంటనే ఆపాలి,**

**కుంభకోణాల కాంగ్రెస్ కు కాళేశ్వరం విలువ తెలియదు.**

**బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి.**








**ధారూర్ సెప్టెంబర్ 02(ప్రజా జ్యోతి)** బడే బాయ్ చోటే బాయ్ ఏక్ హే గోష్ కమిషన్ ఫేక్ హై,కాళేశ్వరంపై కాంగ్రెస్ కు కడుపు మంట కాళేశ్వరంపై కాంగ్రెస్ కుట్రలు వెంటనే ఆపాలి, కుంభకోణాల కాంగ్రెస్ కు కాళేశ్వరం విలువ తెలియదు.బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి.అన్నారు.బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద వికారాబాద్ నుండి తాండూరు వైపు వెళ్లే ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్త లతో కలిసి బైఠాయించి ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి.మాట్లాడుతూ..... భారత రాజ్యాంగను బీజేపీ ఉల్లంఘిస్తుందని రాహుల్ గాంధీ ఉద్యమాలు చేస్తుంటే తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి అదే ఉల్లంఘనలకు పాల్పడుతున్నారని అన్నారు. సీబీఐ.ఈడీ,ఐటీ శాఖలు ప్రధాని నరేంద్రమోడి జేబు సంస్థలు అని విమర్శించిన సీఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ కు ఇస్తామని అనడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలో ఉన్న కాగ్ నివేదికలో కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి లేదని పేర్కొంటే..తెలంగాణలో పీసీ ఘోస్ కమిషన్ ఏర్పాటు చేసిందని,అందులో కూడా ఏమి లేదని తెలిసి సీబీఐకి అప్పగిస్తామని కొత్త కుట్రకు పూనుకుందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో 13 జిల్లాల ప్రజలు,రైతులు తాగునీరు,సాగునీరు పొంది సంతోషంగా ఉన్నారని గుర్తుచేశారు.ఇలాంటి పరిస్థితుల్లో సీబీఐకి వెళ్లి ఏం సాధించుకుంటారని ప్రశ్నించారు.బీఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చేయాలనే కుట్ర రాజకీయాలు కాంగ్రెస్ పార్టీ వాళ్ళు చేస్తున్నారని అన్నారు.14 ఏండ్లు తెలంగాణ రాష్ట్రం పోరాటం చేసిన బీఆర్ఎస్ పార్టీపై పిచ్చి ప్రయత్నాలు ఫలించలేవని,భయం ఎరుగుని బీఆర్ఎస్ పార్టీని ఏం చేయలేరని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ ప్రజల గుండెల్లో చిరకాలం ఉంటడం ఖాయమన్నారు.కాంగ్రెస్, బీజేపీ కుట్రలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటుతామని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ నాయకులు ధర్నా చేస్తున్న సమయంలో పోలీస్ లు బలవంతంగా ధర్నా చేస్తున్న నాయకులను అదుపులోకి తీసుకోని పోలీస్ వాహనంలో పోలీస్ స్టేషన్ కు తరలించారు.దింతో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పోలీస్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించి ఆరెస్ట్ చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలనీ పోలీస్ స్టేషన్ ముందు బైటయించారు.సిఐ రఘురాములు నచ్చజెప్పి పంపివేశారు.ధర్నా చేసిన మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి. నర్సిములు,రాములు,యాత్ర గౌడ్,చాన్, దేవేందర్ నాయక్, జబ్బార్, తెలంగాణ ఉద్యమ కారుడు బాలరాజ్ నాయక్, రవి,లాలయ్య,బిచ్చన్న, శ్రీనివాస్ గౌడ్, రమేష్, శశిధర్ రెడ్డి,పది హేను మంది పై కేసులు నమోదు చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు దేవేందర్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజగుప్త,పోటరి చెన్నయ్య, టౌన్ ప్రెసిడెంట్ యాత్ర గౌడ్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు బజార్ అభివృద్ధికి కృషి చేస్తాం

**చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాములు**

**రైతు బజార్ ను సందర్శించిన మార్కెట్ కమిటీ పాలకవర్గం అధికారులు**





**చేవెళ్ల సెప్టెంబర్ 02(ప్రజా జ్యోతి):** చేవెళ్ల రైతు బజార్ అభివృద్ధికి కృషి చేస్తామని చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్ వైస్ చైర్మన్ రాములు అన్నారు. మంగళవారం మార్కెట్ కమిటీ పాలకవర్గం, అధికారులతో కలిసి రైతు బజార్ ను సందర్శించారు. రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. బీజాపూర్ హైదరాబాద్ రహదారికి ఇరువైపులా కూరగాయల పూలు పండ్ల దుకాణాల్లో వ్యాపారాలు చేసేవారని కానీ ఇటీవల రోడ్డు ప్రమాద ఘటనలో తండ్రి కూతురు చనిపోవడంతో అక్కడ ట్రాఫిక్ రద్దీ దృశ్య కూరగాయలు పండ్లు, పూల దుకాణాలను రైతు బజార్లో పెట్టుకోవాలని అధికారులు సూచించారు. రెండేళ్లుగా రైతు బజార్ నిరుపయోగంగా ఉండడం వల్ల ఎలాంటి సదుపాయాలు లేవు. వెంటనే మార్కెట్ కమిటీ పాలకవర్గం తమ సొంత నిధులతో మరుగుదొడ్లు, నీటి సదుపాయం, కరెంటు సదుపాయాన్ని కల్పించారు. కుళ్ళిన కూరగాయలు వేసేందుకు సిమెంట్ రింగులను ఏర్పాటు చేశారు. రైతు బజార్ లో రైతులకు చిరు వ్యాపారస్తులకు ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని చైర్మన్ వైస్ చైర్మన్ సూచించారు. రైతు బజార్ లో పూర్తిస్థాయి సదుపాయాలను కల్పిస్తామని తెలిపారు. రైతు బజార్ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. చిరు వ్యాపారాలు చేసే వారు రైతు బజార్లోనే కూరగాయలు, పండ్లు పూలు అమ్మాలని సూచించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి మహేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సత్యనారాయణ, మల్లేష్, నరేందర్, ప్రభు, చారి తదితరులు పాల్గొన్నారు.

# బాలాజీ నగర్‌లో పీజీ హాస్టల్ లీజు గడువు తీరకముందే ఖాళీ చేయమని జులుం చూపిస్తున్న ఇంటి యజమాని

**హాస్టల్లో విద్యార్థులు, ఉద్యోగస్తులు ఉండగానే కరెంటు తీసేసి కరెంటు మీటర్లు తీసుకెళ్లిన బాలాజీ నగర్ ఏఈ**

**కరెంటు లేక ఇబ్బందులు పాలైన పీజీ హాస్టల్ విద్యార్థులు, ఉద్యోగులు**

**త్రాగు నీటిని సైతం రాకుండా అడ్డుకుంటున్న ఇంటి యజమాని**

**హరి శ్రీ మెన్స్ హాస్టల్ ముందు ధర్నా నిర్వహించిన పీజీ ఉద్యోగులు**




**కూకట్ పల్లి, సెప్టెంబర్ 02 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి లోని బాలాజీ నగర్ డివిజన్ లో గల ఓ పీజీ హాస్టల్ లో 40 మంది విద్యార్థులు, ఉద్యోగులు ఉండగానే హాస్టల్ యజమాని విద్యుత్ మీటర్లను తొలగించి హాస్టల్ ఉంటున్న వారిని ఇబ్బందులకు గురిచేశాడు. హాస్టల్ యజమాని హాస్టల్ వార్డెన్ కు మధ్య జరిగిన వివాదంలో పీజీ హాస్టల్లో ఉంటున్న 40 మంది యువకులు విద్యుత్ లేక, నీళ్లు లేక, భోజనం లేక రోడ్డుపైన పడ్డారు. దీంతో మంగళవారం హాస్టల్ ముందు యువకులు ఆందోళనకు దిగారు. కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలాజీ నగర్ లోని ప్లాట్ నెంబర్ 15-21-6 లో ఓనర్ రమేష్ చంద్ర మహిష్కర్ స్థానిక మహిళ హరీషకు హరి శ్రీ మెన్స్ పీజీ హాస్టల్ లీజ్ పద్ధతిలో ఇచ్చాడు. లీజ్ సమయంలో హరీష దగ్గర దాదాపు రూ.24 లక్షల రూపాయలు తీసుకున్న ఓనర్ తిరిగి చెల్లించే క్రమంలో ఇద్దరు మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో ఓనర్ కుమారుడైన శశాంక్ మహిష్కర్ తన పలుకుబడిని ఉపయోగించి విద్యుత్ శాఖ అధికారుల సహాయంతో సోమవారం పీజీ హాస్టల్ గదులకు సంబంధించిన 13 మీటర్లను తొలగించాడు. దీంతో హాస్టల్ లో ఉంటున్న 40 మంది వరకు విద్యార్థులు, ఉద్యోగులు రాత్రి నుండి కరెంటు లేక, నీళ్లు లేక, తినడానికి తిండి లేక పలు రకాల ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీంతో మంగళవారం ఉదయం స్థానిక హాస్టల్ ముందు ఆందోళనకు దిగారు. గత రెండు రోజులుగా విద్యుత్ లేక తిండి లేక నీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడ్డామని తమకు న్యాయం చేయాలని ఆందోళన చేశారు. ఈ విషయమై హాస్టల్ లీజ్ తీసుకున్న నిర్వాహకురాలు హరీష మాట్లాడుతూ స్థానికంగా జరుగుతున్న వివాదం కోర్టు పరిధిలో ఉందని అయినప్పటికీ విద్యుత్ శాఖ వారు మీటర్లను తొలగించడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ విషయమై తాను పోలీసులకు ఫిర్యాదు చేసిన వారు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం నిమజ్జనం సందర్భంగా సోమవారం వరకు తమకు టైం కావాలని చెప్పినప్పటికీ ఓనరు విద్యుత్ శాఖ అధికారులు వినకుండా బాలాజీ నగర్ ఏఈ దౌర్జన్యంగా మీటర్లను తొలగించారని ఆమె ఆరోపించారు. హాస్టల్ అదనపు నిర్మాణం కోసం దాదాపు రూ. 15 లక్షల వరకు ఖర్చయిందని, ఇంటి యజమానికి 24 లక్షలు, మొత్తం 40 లక్షల రూపాయలు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి లీజు అవ్వకముందే ఖాళీ చేయాలని, మహిళను అని చూడకుండా ఇంటి యజమాని కుమారుడు దుర్భాషలాడుతున్నాడని తెలిపారు. ఇప్పటికైనా పోలీసులు ఈ విషయంపై దర్యాప్తు చేసి న్యాయం చేకూరే విధంగా చేయాలని హరీష పోలీసులను కోరారు.

## సమాజంలోని నిరుపేదల ఆరోగ్యానికి దాతృత్వ సేవా కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలి

**రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ యువనేత గాదె శివ చౌదరి**



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 02 (ప్రజా జ్యోతి) :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం గోపాల్ నగర్ లో వారి అభిమానులు ఏర్పాటు చేసిన వివిధ సేవా కార్యక్రమాల్లో భాగంగా రక్తదానం, మెడికల్ క్యాంపు, అన్నదాన కార్యక్రమాల్లో అభిమానుల ఆహ్వానం మేరకు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువనేత గాదె శివ చౌదరి పాల్గొని రక్తదాతలకు ధృవీకరణ పత్రాలను అంద జేశారు. ఈ సందర్భంగా శివ చౌదరి మాట్లాడుతూ సంపాద నలో సగ భాగం సమాజాభివృద్ధి సంక్షేమం, దాతృత్య సేవా కార్యక్రమాలకు ఖర్చు చేసి సమ సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు అనారోగ్యానికి గురైన అనేక మంది నిరుపేదలు రక్తదా తల ద్వారా తిరిగి మెరుగైన వైద్యం చేయించుకుని ఆరోగ్య వంతులుగా కుటుంబ సభ్యులతో కలిసిపోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, అజయ్, అనిల్, యువ నాయకులు రమణ, వరుణ్, పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

## స్పర్స్ వీక్ 2025- రైజింగ్ ది బార్ను ప్రారంభించిన యాక్సిస్ బ్యాంక్

**సోమాజిగూడ, సెప్టెంబర్ 2(ప్రజాజ్యోతి) :** భారతదేశంలో అతిపెద్ద ప్రైవేటు బ్యాంకులలో ఒకటైన యాక్సిస్ బ్యాంక్ దేశ వ్యాప్తంగా ఉన్న 5,868 బ్రాంచ్లలో లక్షకు పైగా ఉద్యోగులను ఒకే వేదికపైకి తీసుకొచ్చి ప్రతిష్టాత్మక వారోత్సవం స్పర్స్ వీక్ 2025ను సోమవారం ప్రారంభించింది. సెప్టెంబర్ 1 నుంచి 5వ తేదీ వరకు జరగనున్న ఈ కార్యక్రమం బ్యాంక్ సేవలను, సంస్కృతిని మరింతగా %షుష% ప్రజల్లోకి తీసుకు వెళ్ళే లక్ష్యంగా ముందుకు సాగుతుంది. ఈ సందర్భంగా సీఈఓ అమితాబ్ చౌదరి మాట్లాడుతూ.. స్పర్స్ మన కల్చర్కు ప్రతిబింబమని, ఇది వారోత్సవం మాత్రమే కాదన్నారు. ఎ

# మందకృష్ణ మాదిగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల ఇంచార్జి బక్కని రవి**



**మహేశ్వరం, సెప్టెంబర్ 02,(ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం రఘుపతి కాంప్లెక్స్ లో ఎమ్మార్పీఎస్,ఎమ్మెస్పి అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ మహేశ్వర మండలం ఇన్చార్జి బక్కని రవి మాదిగ మాట్లాడుతూ కందుకూరు మండలానికి 8 తేదీన పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ రావడం జరుగుతుందని వికలాంగులు 6000 వృద్దులు 4000, వితంతువులకు 4000 పె పెంచాలని డిమాండ్తో మందకృష్ణ మాదిగ గారు రావడం జరుగుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే వికలాంగుల 6000 వేలు ఇస్తామని వృద్ధులకు వితంతువులకు 4000 ఇస్తామని 20 నెలలు గడుస్తున్న ఇప్పటికీ ఇవ్వకపోవడానికి నివసిస్తూ కందుకూరు మండల కేంద్రంలో వికలాంగులు వృద్దులు వితంతువుల పింఛన్దారుల మహాసభ నిర్వహిస్తున్నాం కాబట్టి మహేశ్వరం మండలం నుండి ప్రతి గ్రామం నుండి వికలాం గులను వృద్ధులను వితంతువులను తరలించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మహేశ్వర మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ, ఎమ్మెస్పీ మండల అధ్యక్షుడు ఎర్ర కృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు జంగన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎర్ర నవీన్ కుమార్ మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి నడుక్కూడా అర్జున్ మాదిగ,వర్కల కుమార్ మాదిగ,పెండ్యాల మల్లేష్ మాదిగ, యాదయ్య మాదిగ, విజయ్ మాదిగ, సురేష్ మాదిగ, రమేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## రామచందర్ రావుకు బిజెపి నాయకుల ఘన స్వాగతం



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 02 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ అధ్యక్షులు ఎన్.రామచంద్ర రావు నల్గొండ పర్యటనకు వెళుతున్న క్రమంలో పెద్ద అంబర్పేట్ ఓ ఆర్ ఆర్ వద్ద ఆయనకు ఘనంగా స్వాగతం పలికిన రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసు పల్లి ప్రతాప్, బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు బచ్చుగళ్ళ రమేష్, పరంగి శ్యాం తదితరులు ఉన్నారు.

## సేవలాల్ మహారాజ్ గుడి నిర్మాణానికి ఆర్థిక సహాయం చేసిన హర్షగూడ గ్రామానికి చెందిన కేతావత్ విజయకుమార్



**మహేశ్వరం, సెప్టెంబర్ 02,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం హర్షగూడ గ్రామంలో నిర్మిస్తున్న బంజారాల ఆరాధ్య దైవం అయిన సేవలాల్ మహారాజ్, మేరామ యాడి, గుడి నిర్మాణానిక హర్షగూడ వాస్తవ్యులు కీర్తిశేషులు కేతావత్ లస్కర్యా నాయక్ కుమారుడు కేతావత్ విజయకుమార్ తన వంతుగా 50100,50వేల ఒక వంద రూపాయలు విరాళం ఇవ్వడం జరిగింది. వారి వారి కుటుంబం పైన వాళ్ళ పంట పైర్లపైన ఆ సేవాలాల్ మేరమయాడి ఆశీస్సులు దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దలు హర్షగూడ మాజీ ఎంపీటీసీ విజయ్ కుమార్, మాజీ ఉప సర్పంచ్ జటావత్ రవి నాయక్, సీనియర్ మాజీ 4 వ వార్డ్ నెంబర్, సభావత్ రాజు నాయక్, 10 వార్డ్ నెంబర్, పెంద్యాల కుమార్, యాదయ్య గౌడ్, గోవింద్ నాయక్, శ్రీను నాయక్, రామ్ సింగ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.


## తెలుగువారి గుండెల్లో చిరకాలం కొలువుండే రైతుబాంధవుడు



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 02 (ప్రజా జ్యోతి)** ఆరోగ్యశ్రీ ప్రదాత చెరగని చిరునవ్వుల మరపురాని మహానేత స్వర్గీయ డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి16వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన టిపిసిసి రాష్ట్ర నాయకులు శ్రీ కొత్త కుర్మ శివ కుమార్,తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు(మాజీ సర్పంచ్) కౌన్సిలర్ శ్రీ కొత్త కురుమ మంగమ్మ శివకుమార్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని, రాష్ట్ర ప్రజల కోసం ఆయన ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. భౌతికంగా ఆయన మన మధ్య లేకపోయినా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు.

# నవజీవన్ నగర్ కాలనీలో లడ్డు వేలంపాట

### రూ.2,01,116 లక్షలకు దక్కించుకున్న జి త్రిమూర్తులు



**బాలానగర్, సెప్టెంబర్ 02 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ లో గల నవజీవన్ కాలనీలో ప్రతిష్ఠించిన శ్రీశ్రీశ్రీ లక్ష్మీ విజయ గణపతి స్వామి వారు మహా మహిమాన్వితమైన శక్తి కలిగిన వారని తెలిపారు. దానికి తార్కాణాలు దృష్ట్యాంతాలు ఎన్నో ఉన్నాయి. ఆ స్వామివారి దయవల్ల నవజీవన్ నగర్ లో అందరూ సుఖశాంతులతో వర్ధిల్లుతున్నారు. సుమా రుగా చాలా దూరం నుంచి కూడా ఈ మన లక్ష్మి గణపతిని దర్శించడానికి వస్తూ ఉంటారు. ఎంతోమంది తమ తమ కోరికలు నెరవేర్చుకొని స్వామివారికి మొక్కులు తీర్చుకుంటున్నారు. ఈ మధ్యనే స్వామివారికి మొత్తము వెండి కవచాన్ని కూడా భక్తుల సహాయ సహకారాలతో చేయించడం జరిగింది. ఇదంతా తమ, తమ కోరికను నెరవేర్చుకున్నటువంటి వాళ్ళు అందించినటువంటి కానుకలతో చేయించినటువంటిది. ఇక్కడ జరిగినట్టు సంకష్టహర చతుర్థి వ్రతం ఇంకెక్కడ జరగదు అనడంలో అతిశయోక్తి లేదు. ఇంతటి మహిమాన్వితమైన దేవాలయంలో 19 సంవత్సరా లుగా జరుపుకుంటున్నటువంటి వినాయక చతుర్థి ఉత్సవాలలో జీ త్రిమూర్తులు సోమవారం రాత్రి రూ. 201116, రెండు లక్షల ఒక వెయ్యి 16 రూపాయల లడ్డును కైవసం చేసుకున్నారు. ఇంతకుముందు లడ్డును పొందిన వారు కూడా చాలా వరకు కూడా తన వ్యాపారాల్లో గాని, ఇతర వ్యవహారాల్లో గాని అభివృద్ధి పొందినటువంటి వారే.

ఈ లక్ష్మీ విజయ గణపతిని దర్శించిన వారికి అన్ని రకాల విజయాలతో పాటు ఐశ్వర్యాధులు కూడా అందుతాయని చాలామంది ఉత్తమ అనుభవంతో చెప్పినటువంటి మాటలు కూడా ఇక్కడ అందరికీ గుర్తు చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు వ్యవస్థాపకులు శ్రీ శ్రీ విద్వాన్ రాఘవేంద్ర శర్మ, ప్రెసిడెంట్ పి రామ్మోహన్, జనరల్ సెక్రెటరీ ఆర్కే రాజు పటేల్, కోశాధికారి దయానంద్, వైస్ ప్రెసిడెంట్ సురేష్ సింఘానియా, రవీందర్, ఆంజనేయులు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు

## యువతతో చాయ్ పై చర్చ..

### -పాల్గొన్న మారుతీ కిరణ్ బూనేటి




**పరిగి, సెప్టెంబర్ 02 (ప్రజాజ్యోతి) :** ప్రవాస్ యోజన పల్లె పల్లెకు బిజెపి కార్యక్రమం లో భాగంగా పరిగి మండల అధ్యక్షురాలు అనసూయ శ్యాంసుందర్ ఆధ్వర్యంలో యువతతో చాయ్ పై చర్చ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతీ కిరణ్ బూనేటి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు అనసూయ శ్యాంసుందర్ మాట్లాడుతూ రాబోవు పంచాయతీ ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికల గురించి చర్చించడం జరిగిందని తెలిపారు. బిజెపి ఓటు బ్యాంకు పెరిగిందని ఇలాగే కలిసి పని చేస్తే జడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచ్ వార్డు మెంబర్లు గెలుస్తామని కార్యకర్తలకు మార్గ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలోలి బిజెపి సీనియర్ నాయకులు కేశవులు, పరిగి అసెంబ్లీ కన్వీనర్ ఉగ్ర నరసింహ, పరిగి మండల ప్రధాన కార్యదర్శులు రమేష్ , వీరేష్, ఉపాధ్యక్షులు నారాయణ, బిజెపి నాయకులు రామ్ రెడ్డి, ఆంజనేయులు, కె. మల్లేష్, రవి, భీమయ్య, తిరుపతి, శివ, హరీశ్వర్ రెడ్డి, నవీన్, అనిల్, మణికంఠ, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.




## అన్నదాతకు ఆత్మీయ సత్కారం పోస్టర్ ఆవిష్కరణ

### మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు, అశోక్ కుమార్




**సెప్టెంబర్ 02 (ప్రజాజ్యోతి) :**యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఆధ్వర్యంలో రైతులను కాపాడాలి, రైతులను గౌరవించాలనే ఉద్దేశ్యంతో అన్నదాతకు ఆత్మీయ సత్కారం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని యూత్ ఫర్ యాంటీ కరప్షన్ పౌండర్ రాజేంద్ర పల్నాటి తెలిపారు. అందులో భాగంగా కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు, మాజీ వ్యవసాయ అధికారి అశోక్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అన్నదాతల సంఖ్య పెరగడం లేదని, నేటి సమాజంలో రైతన్నకు అండ కరువైపోయిందన్నారు. రైతును బతికించాలి, యువ రైతులను పెంపొందించాలనే ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమం ఈ నెల 14, అదివారం నిర్వహిస్తున్నామని రాజేంద్ర తెలిపారు. రెండు రాష్ట్రాలకు సంబంధించిన రైతులను ఎంపిక చేస్తున్నామని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిబిఐ మాజీ జెడి లక్ష్మినారాయణ, ఆర్పీ పట్నాయక్ ఇతర వైస్ చాన్సలర్లు హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రావు, వరికుప్పల గంగాధర్, పాశిగంటి వంశీకృష్ణ, నాగేంద్ర, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ మున్సిపాలిటీలో గణేష్ నిమజ్జనాన్ని
# 6వ తేదీన జరుపుకోవాలి

**గణేష్ నిమర్జనం ప్రశాంతంగా జరుపుకోవాలని**

**మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు, ఆర్జిఐఏ సిఐ బాలరాజు**

**మున్సిపల్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీలు, వినాయక మండపాల నిర్వాహకులతో సమీక్ష సమావేశం**





రాజేంద్రనగర్, సెప్టెంబర్ 02 (ప్రజా జ్యోతి) శంషాబాద్ మున్సిపాలిటీలో గణేష్ నిమజ్జనాన్ని 6వ తేదీన జరుపుకోవాలి మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు, ఆర్జిఐఏ సిఐ బాలరాజు పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో గణేష్ నిమర్జనాన్ని జరుపుకోవడానికి మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ఇరిగేషన్ అధికారులు, విద్యుత్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గణేష్ మండపాల నిర్వాహకులతో శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు, ఆర్జిఐఏ సిఐ బాలరాజు నిర్వహించి సమీక్ష సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గణేష్ నిమజ్జనాన్ని ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు. 7వ తేదీన ఆదివారం చంద్రగ్రహణం ఉన్నందున వేద పండితులు పెద్దలు తెలియజేసిన దాన్ని ప్రకారం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న గణనాథులను 6వ తేదీన నిమర్జనం చేయడానికి అందరి సమక్షంలో అందరి అభిప్రాయం మేరకు నిర్ణయించడం జరిగిం దన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న వినాయక మండపాల నిర్వాహకులు, యువకులు, పెద్దలు అందరూ సహకరించి గణేష్ నిమర్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. ఎక్కడ ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులు మున్సిపల్ సిబ్బంది అప్రమత్తంగా ఉంటారని ఎక్కడైనా ఎలాంటి ఇబ్బంది ఉన్న పోలీసులకు మున్సిపల్ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ ప్రేమ్ రాజ్, నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూదల వెంకటేష్ గౌడ్, నాయకులు శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్ యాదవ్, చేవెళ్ల ప్రసాద్, దేవేందర్, ప్రభాకర్, శ్రీకాంత్ రెడ్డి, ఇరిగేషన్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు, ఎలక్ట్రిసిటీ అధికారులు, మున్సిపల్ సిబ్బంది, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు పంట నమోదు చేసుకోవాలి

**చేవెళ్ల మండల వ్యవసాయ అధికారి శంకర్ లాల్**



చేవెళ్ల సెప్టెంబర్ 02(ప్రజా జ్యోతి): ప్రతి రైతు బాధ్యతగా పంట నమోదు చేసుకోవాలని చేవెళ్ల మండల వ్యవసాయ అధికారి శంకర్ లాల్ తెలిపారు. మంగళవారం వ్యవసాయ శాఖ ప్రకటనను విడుదల చేసింది. రైతులు తమ పొలంలో సాగు చేస్తున్న పంట వివరాలు తమ క్లస్టర్ ఏఈఓ ని సంప్రదించి పంట నమోదు చేసుకోవాలని సూచించారు. పంట నమోదు చేసుకున్న రైతులు ప్రభుత్వం ప్రకటించే కనీస మద్దతు ధర లభిస్తుందని పంటలకు బీమా వర్తిస్తుందని చెప్పారు. అలాగే రైతు భరోసా వస్తుందన్నారు. పంట నమోదు చేసుకున్న రైతులను మాత్రమే అన్ని సంక్షేమ పథకాలకు అందుతాయని కావున రైతులందరూ పంట నమోదు చేసుకోవాలని సూచించారు.

# భక్తిశ్రద్ధలతో విఘ్నేశ్వరునికి విశేష పూజలు

**అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న పిఎసిఎస్ చైర్మన్ వెంకట్ రెడ్డి డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి**





చేవెళ్ల సెప్టెంబర్ 02(ప్రజా జ్యోతి): చేవెళ్లలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. వినాయక మండపాల వద్ద ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంటుంది. పూజలు, అన్నదాన కార్యక్రమాలతో మండపాలు కళకళలాడుతున్నాయి. సోమవారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని సిపిఐ కాలనీలో సిపిఐ కాలనీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పూజా కార్యక్రమానికి చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన ప్రభువు చేవెళ్ల మాజీ ఎంపిటీసీ గుండాల రాములు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...వినాయకుడి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని గణనాథుని వేడుకున్నట్లు వారు తెలిపారు. వినాయక ఉత్సవాలలో కాలనీ వాసులు మహిళలు పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళలు భక్తి గీతాలు ఆలపిస్తూ నృత్యాలు చేశారు. ప్రతి ఏటా సిపిఐ కాలనీలో వినాయక ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రెడ్డి, టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, రవీందర్ రెడ్డి, మద్దెల శ్రీనివాస్, బాబురావు, భాను, కృష్ణ, చిన్న, సత్యనారాయణ, నాని, రాము, సురేందర్, బంగారయ్య,శివ, లడ్డు, విన్ను, శివ శంకర్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## తోలారాం వెల్నెస్ లిమిటెడ్ తో సాంప్రే న్యూట్రిషన్స్ లిమిటెడ్ ఒప్పందం

SAMPRE
Sampre Nutrition Limited

హైదరాబాద్, సెప్టెంబర్ 02 (ప్రజా జ్యోతి) : ప్రముఖ మిఠాయి తయారీదారు అయిన సాంప్రే న్యూట్రిషన్స్ లిమిటెడ్ నైజీరియాలోని టోలారామ్ వెల్నెస్ లిమిటెడ్‌తో గత నెల ఆగస్టు 16 తయారీ ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు సాంప్రే న్యూట్రిషన్స్ లిమిటెడ్ ప్రతినిధులు మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. న్యూట్రాస్యూటికల్, ఆహార కార్యకలాపాలను పెంచడానికి, సంస్థ కార్యకలాపాలను విస్తరించడానికి మూడు సంవత్సరాల ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. ఒప్పందం ప్రకారం, సాంప్రే న్యూట్రిషన్స్ అంగీకరించిన స్పెసిఫికేషన్లు, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా టోలారామ్ వెల్నెస్‌కు న్యూట్రాస్యూటికల్, ఆహార ఉత్పత్తులను తయారు చేసి సరఫరా చేస్తుందన్నారు.

## గణనాథునికి బిజెపి నాయకుడు తిరుపతి ఘనమైన పూజలు





సికింద్రాబాద్ సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి) ఓల్డ్ బోయినపల్లి డివిజన్ పరిధిలో 119డివిజన్ బిజెపి నాయకులు ఏనుగు తిరుపతి మంగళవారం పలు వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.డివిజన్ లోని హనుమాన్ నగర్, భవాని నగర్,ఎల్ బి నగర్,సూర్య మెన్షన్,వైశ్య బ్యాంకు కాలనీ,సూర్య ఎంక్లేవ్,కట్ట మైసమ్మ నగర్ లతో పాటు వివిధ బస్తీలు,కాలనీలలో వినాయక మండపాలను సందర్శించి పూజలు నిర్వహించి గణపయ్య ఆశీర్వాదం తీసుకొని అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వినాయక మహోత్సవ వేడుకలు శాంతియుత వాతావరణంలో జరుపుకునేందుకు భక్తులు ఒకరికి ఒకరు సహకరించుకోవాలని సూచించారు.నిమజ్జన సమయంలో ప్రభుత్వ అధికారుల జాగ్రత్తలు పాటించాలని టపాసులు కాల్చకుండా సంయమనం పాటించాలని కోరారు.విద్యుత్ వినియోగంలో పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్,హర్జిత్ సింగ్,సాయి,సందీప్ సింగ్,చింటు, తిరుపతి,మహేష్,వికాస్,ఎంజె రాజు తదితరులు పాల్గొన్నారు.

## యూసఫ్ గూడా లో పర్యటించిన మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్



యూసఫ్ గూడా,సెప్టెంబర్2(ప్రజాజ్యోతి) : జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని యూసఫ్ గూడా డివిజన్ లో మంగళవారం ఇంచార్జ్ ఫిరోజ్ ఖాన్ తో కలసి టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్ పర్యటించారు. డివిజన్ పరిధిలో పర్యటిస్తూ ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల కోసం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ స్పోక్ పర్సన్ నిజాముద్దీన్, లియకత్ అలీ, రాము, సుమన్ ఠాకూర్, రంజిత్ రెడ్డి, కిషోర్ నాయుడు, సలీం ఖాన్, వెంకట్ రెడ్డి, ముక్రం, రవి కాంత్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ కు టికెట్ ఇవ్వాలి

**జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం**

**మద్దతు పలికిన నాయి బ్రాహ్మణుల అధ్యక్షులు చంద్రశేఖర్**



జూబ్లీహిల్స్,సెప్టెంబర్2(ప్రజాజ్యోతి) :జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎల్లారెడ్డి గూడలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంకు పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణులు పలు సమస్యలను అంజన్ కుమార్ యాదవ్ దృష్టికి తీసుకువచ్చారు. అట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అంజన్ కుమార్ యాదవ్ తెలిపారు. జూబ్లీహిల్స్ లో జరగనున్న ఉప ఎన్నికలలో అంజన్ కుమార్ యాదవ్ కు టికెట్ ఇవ్వాలని కోరుతూ వారు మద్దతు తెలిపారు. ఉప ఎన్నికలలో అంజన్ కుమార్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి లు యాదగిరి, శివశంకర్, ఉపాధ్యక్షులు స్వామి, సంతోష్ కుమార్, కోశాధికారి దత్తు, తెలంగాణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు పాల్వాయి శ్రీనివాస్ నాయి, వెంకటేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణంను పరిరక్షిద్దాం

**శేరిలింగంపల్లి నియోజకవర్గ సమస్త ప్రజలకు వినాయక చవితి పర్వదినం శుభాకాంక్షలు**

**పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ**



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 02 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మసీదు బండ, తార నగర్,తుల్జాభవాని దేవాలయం ప్రాంగణంలో వినాయక చవితి పర్వదినంను పురస్కరించుకుని వినాయక మండపం వద్ద నిర్వహించిన పూజ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మారబోయిన రాజు యాదవ్ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... జీవితంలో ఎదురయ్యే విఘ్నాలు తొలగించి విజయాలను దరిచేర్చేవాడు వినాయకుడు.అని అందుకే ఆయన్ను విఘ్నేశ్వరుడు అంటారు అని ఎంతో మంది దేవుళ్లు ఉన్నప్పటికీ మొదట పూజలు అందుకునేది ఆయనే కాబట్టి ఆదిదేవుడుగా కొలుస్తారు అని ఏనుగు తల, మనిషి శరీరం కలిగి ఉండి ఒకే దంతం కలిగి ఉండటంచేత ఏకదంతుడుగా కీర్తించబడుతున్నాడు అని దేవగణాలకు అధిపతి కాబట్టి గణపతిగా పూజలు అందుకుంటున్నాడు అని సకల లోకాల సర్వ జనులకు శుభాలు కలిగించే ఆ బొజ్జ గణపయ్య పండుగ వినాయక చవితిని అందరూ ఘనంగా జరుపుకుంటారు.అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియజేసారు.పండుగ ను చక్కటి వాతావరణం లోకుటుంబ సభ్యుల మధ్య ఆనందాయకంగా ,సంతోషకరంగా జరుపుకోవాలని పిలుపునివ్వడం జరిగినది.అదేవిదంగా వినాయక చవితి పండుగ ను ఘనంగా నిర్వహించుకోవడానికి అన్ని రకాల వసతులు కలిపించాలని,పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించడం జరిగినది.



ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చక్కటి వాతావరణం లో జరుపుకునేందుకు వీలుగా అన్ని రకాల వసతులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించడం జరిగినది అని పిఏసి చైర్మన్ గాంధీ పేర్కొన్నారు.అదేవిధంగా ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను పూజించి మన యొక్క పర్యావరణాన్ని కాపాడుకుందాం చెరువులను కలుషితం చేయకుండా వీలైనంత వరుకు మట్టి వినాయకులను మన యొక్క స్వగృహం ప్రాంగణంలో నే నిమజ్జనం చేసుకోవాలిందిగా కోరుతున్నాము అని, అదేవిధంగా పర్యావరణ హితం మట్టి గణపతులను పూజించాలని ఈ విషయంలో మహిళలు ముందుండాలని,ప్రతి ఒక్కరికి అవగహన కలిపించాలని, మట్టి వినాయకులను పూజించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.అదేవిధంగా భవిష్యత్ తరాల ను దృష్టిలో పెట్టుకొని సమాజ హితం పర్యావరణ పరిరక్షణలో భాగంగా పర్యావరణ హితం ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను పూజించాలని సూచించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన వినాయక విగ్రహాల ద్వారా చెరువులు కలుషితం అవుతాయి అని ,పర్యావరణ సమతుల్య త దెబ్బ తింటుంది అని కావున భావితరాలను దృష్టిలో పెట్టుకొని మట్టి వినాయక విగ్రహాలను ప్రతి ఒక్కరు తప్పకుండా పూజించి పర్యావరణంను పరిరక్షించాలని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు ,భక్తులు,కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ నిబంధనలకు లోబడే వీధి వ్యాపారాలు చేసుకోవాలి

**మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర**

**బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్యాలయంలో టౌన్ వెండింగ్ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం.**



రాజేంద్రనగర్, సెప్టెంబర్ 02 (ప్రజా జ్యోతి) మున్సిపాలిటీ నిబంధనలకు లోబడే వీధి వ్యాపారాలు చేసుకోవాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర పేర్కొన్నారు. కమీషనర్ డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశాల మేరకు 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంగళవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ శరత్ చంద్ర ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో టౌన్ వెండింగ్ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో రెడ్, అబర్ జోన్ లో ఉండే వీధి విక్రయదారులు గ్రీన్ స్ట్రీట్ వెండర్ జోన్ లో మాత్రమే తమ వ్యాపారులు చేసుకోవాలన్నారు. అదేవిధంగా సిబిజి సంఘాలును ఏర్పాట్లు చేసుకోవాలని, నెలవారీ టౌన్ వెండింగ్ కమిటీ





సమావేశం, ఆత్మ నిర్బర్ నిధి పథకంలో గుర్తించబడిన వీధి విక్రేయదారులకు ఋణాల మంజూరి, రుణాలు చెల్లింపు, డిజిటల్ ఆన్ బోర్డింగ్ శిక్షణ శిబిరం నిర్వహణ, వీధి విక్రేయదారులను గుర్తించడం జరుగుతుందని, వారికి గుర్తింపు కార్డు జారిచేయడం, వ్యక్తిగత బ్యాంకు ఖాతాలు తెరవడం జరుగుతుంది అన్నారు. వీది విక్రేయదారుల గ్రూపుల ఏర్పాటు, బ్యాంకు ఖాతాలు తెరిపించడం, వీది విక్రేయదారుల స్వయం ఉపాధి కార్యక్రమాలు, పీఎంజెజిబివై, పిఎంఎస్బివై పథకాల ద్వారా వీది విక్రేయదారుల భీమా, వీది విక్రేయదారుల ఆర్థిక మరియు అక్షరాస్యత పై సమావేశంలో సమీక్షించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో కన్వేయర్ శ్రీలత, టౌన్ వెండింగ్ కమిటీ సభ్యులు రాకేష్, డాక్టర్ దిరాజ, మెడికల్ ఆఫీసర్ సత్యనారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ మెంబెర్ ప్రేమ, బ్యాంకు మేనేజర్ నిఖిల్, వీది విక్రయదారుల ప్రతినిధులు,ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు

# కాళేశ్వరంపై సిబిఐ విచారణకు సిఫారసు చేయడం సిగ్గుచేటు

బిఆర్ఎస్ పార్టీ శంషాబాద్ మండల అధ్యక్షుడు మోహన్ రావు

శంషాబాద్ లోని హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆందోళన, రాస్తారోకో ధర్నా





రాజేంద్రనగర్, సెప్టెంబర్ 02 (ప్రజా జ్యోతి) కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం సిబిఐ విచారణకు సిఫారసు చేయడం సిగ్గుచేటని శంషాబాద్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మండల్ల మోహన్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సిబిఐ కేసు వేయడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి కార్తీక్ రెడ్డి పిలుపుమేరకు శంషాబాద్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మోహన్ రావు ఆధ్వర్యంలో మంగళ వారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని హైదరా బాద్ బెంగళూరు జాతీయ రహదారిపై ర్యాలీ, ధర్నా చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం వేసిన ఘోష్ కమిటీ నివేదికను పక్కనపెట్టి, కేవలం కేసీఆర్ ను బదునాం చేయాలనే ఉద్దేశంతో, దిక్కుమాలిన, కుట్రపూరిత రాజకీయాలకు కాంగ్రెస్ ప్రభుత్వం తెరలేపిందని మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో అన్ని రంగాలలో వెనుకబడిపోయిన తెలంగాణ ప్రాంతం కేసీఆర్ పాలనలోనే ప్రగతి వైపు నడిచిం దని అన్నారు.దేశంలోని ఎక్కడలేని విధంగా రైతు సంక్షేమం కోసం, రైతు బాగు కోసం నిరంతరం శ్రమించి కాళేశ్వరం, పాలమూరు ఎత్తిపోతల వంటి సాగునీటి ప్రాజెక్టులను నిర్మించిన గొప్ప నేత, తెలంగాణ అపర భగీరథుడు కెసిఆర్ అనే విషయం తెలంగాణ ప్రజలందరికీ తెలుసని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి కుట్రపూరిత రాజకీయ తత్వంలను తెలంగాణ ప్రజలు గ్రహిస్తున్నారని, సరైన సమయంలో సరైన సమాధానం చెబుతారని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ సతీష్ కుమార్,కొనమల శ్రీనివాస్, గుడెపు అశోక్, ప్రధాన కార్యదర్శి గౌస్ పాషా, రాజశేఖర్ గౌడ్, పరమేశ్వరి, వీరాచారి, చక్రధర్ రెడ్డి ,శంకర్రెడ్డి, గుంటి చరణ్, పరంధాములు, లాల్ సింగ్, నరసింహ, వెంకటేష్ ముదిరాజ్, మురళి, రమేష్ గౌడ్, గిరి, అర్జున్, కృష్ణ, మహేష్ యాదవ్, గోపాల్, శేఖర్, రవి, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# వినాయక అన్నదాన ప్రసాదములో పాల్గొన్న రవికుమార్ యాదవ్



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 02 (ప్రజాజ్యోతి): వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని మాదినగూడ హనుమాన్ యూత్ అసోసియేషన్ వినాయక మండపం వద్ద బీజేపీ హఫీజ్ పేట్ డివిజన్ కంటెస్టడ్ కార్పొరేటర్ బోయిని అనూష మహేష్ యాదవ్ సహకారంతో పూజ,అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు%ఽ%శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవి కుమార్ యాదవ్,స్థానిక బిజెపి నాయకులు, మిత్రులు శ్రేయోభిలాషులు తో కలిసి బోయిని అనూష మహేష్ యాదవ్ పాల్గొని ఆ గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద కార్యక్రమాని ప్రారంభించారు. తదనంతరం పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటా విఘ్నేశ్వరుని కటాక్షం సదా ఉండాలని,ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని,చేపట్టే పనుల్లో ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయాలు సాధించాలని ఆస్వామి వారిని ప్రార్థించాను. ఈ యొక్క పూజ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు సురేష్ కురుమ,కుమార్, శంకర్, ఆంజనేయులు ,దినేష్, శ్రీనివాస్ యాదవ్,కాలనీ వాసులు,భక్తులు,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విజయాలను కలిగించే విఘ్నేశ్వరునికి ఘనంగా పూజలు నిర్వహించిన పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ



కూకట్ పల్లి, సెప్టెంబర్ 02 (ప్రజా జ్యోతి) : శేరిలింగంపల్లి నియోజకవర్గ, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో జయశంకర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక మండపానికి పీఏసీ చైర్మన్ ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ, హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు ముఖ్య అతిథులుగా హాజరై గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు అన్న దాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ ప్రతి శుభకార్యంలో మొదటి పూజను అందుకునే అధిదేవుడు, విఘ్నేశ్వరు దు అలాంటి విఘ్నేశ్వరుడికి ప్రత్యేకమైన ఈ నవరాత్రి ఉత్సవాల్లో ప్రతి ఇంట్లో, ప్రతి బస్తీలో, కాలనీల్లో గణేషుని ప్రతిమలను నెలకొల్పుకొని పూజలందుకొనే విఘ్నేశ్వరుడు మన కష్ట నష్టాలను కడతేర్చి సుఖ సంతోషాలను ప్రసాదించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జిల్లా గణేష్, మాదాపూర్ శ్రీనివాస్ యాదవ్, కాలనీ అధ్యక్షులు పతెం మహేందర్, నాయకులు వెంకటకృష్ణ,

బాగులు రవి, లాలన్ కార్తీక్, రెహమాన్, బస్తీవాసులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గా దుగ్గని శ్యామల



అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 02 (ప్రజా జ్యోతి) తుర్కయంజాల్ మున్సిపాలిటీ మన్నెగూడ ఎన్ఎస్ఆర్ కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు దుగ్గని శ్యామల రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా తిరుమల హిల్స్ కాలనీలోని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి నివాసంలో మల్ రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా దుగ్గని శ్యామల నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నమ్మకానికి మారుపేరు మల్ రెడ్డి రంగన్న అని కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేస్తే రంగన్న తప్పకుండా గుర్తిస్తారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ఆయన ఎంతగానో కృషి చేశారని, అందుకే ఆయనకు కష్టపడి పని చేసే కార్యకర్తల విలువ తెలుసునన్నారు. రంగారెడ్డి జిల్లాలో పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి కృషిచేసిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెల్లా నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ పెద్దలకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.

# గణేష్ ఉత్సవాల్లో పాల్గొని అన్నదాన కార్యక్రమం నిర్వహించిన టీపీసీసీ కార్యదర్శి యేలిమేటి అమరేంద్ర్ రెడ్డి





మహేశ్వరం, సెప్టెంబర్ 02,(ప్రజా జ్యోతి) మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని మల్లాపూర్ బాలాపూర్ గ్రామంలో మల్లాపూర్ గణేశ్ ఉత్సవ సమితి సహా వివిధ సంఘాల ఆధ్వర్యంలో గణేశ్ పూజలు, అన్నదాన కార్యక్రమాలు భక్తిశ్రద్ధల తో నిర్వహించబడ్డాయి ఈ వేడుకకు ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే టీపీసీసీ కార్యదర్శి యేలిమేటి అమరేంద్ర్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం మల్లాపూర్ గణేశ్ ఉత్సవ సమితి, బీసీ యువ జన సంఘం, బాల గణేశ్ యువత సంఘం, ఆల్ ఫ్రెండ్స్ యువజన సంఘం, అథాపురం చెన్నరెడ్డి అసోసియేషన్ తరఫున టిల్లు, అఖిల్, రంగయ్య, వెంకటేష్, నరేందర్ అరేకర్, అరవింద్ గౌడ్, సురేశ్ గౌడ్, అంజా అషిక్, విజయ్, రఘువేందర్, ఆనంద్, ఎ. ప్రశాంత్, కె. అరవింద్, జి. శ్రీనివాస్, కె. శివ, సురేశ్, శ్రీనివాస్ రెడ్డి, సీతారాం రెడ్డి, శివరెడ్డి, ఉమేశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు వంగేటి మధుసూదన్ రెడ్డి, ఆచన్ శ్రీనివాస్, రాజేష్ ఠాకూర్, హాజరై సేవలందించారు.

# ఐఐఐటీ హైదరాబాద్ 28వ వార్షికోత్సవాన్ని

# సైబర్ సెక్యూరిటీపై ప్రత్యేక దృష్టి

**డీజీపీ డాక్టర్ జితేందర్ తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్.**






**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 02 (ప్రజాజ్యోతి):** ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ హైదరాబాద్ 28వ వార్షికోత్సవాన్ని నేడు సైబర్ సెక్యూరిటీపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ఘనంగా జరుపుకుంది. ఈ వేడుకకు తెలంగాణ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) డాక్టర్ జితేందర్ ముఖ్య అతిథిగా,తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్, ఐపీఎస్ అతిథిగా హాజరయ్యారు. వీరు కలసి ఐఐఐ టిహెచ్ కొత్త సైబర్ మంథన్ (సెక్యూరిటీ మేనేజ్మెంట్ నెక్స్ట్ జనరేషన్ టెక్నాలజీ అడ్వాన్స్మెంట్ నెట్వర్క్) సెంటర్ టిజిసిఎస్ బి యొక్క వ్యూహ లాబ్స్ సైబర్ ఇన్నోవేషన్ ల్యాబ్లను ఆవిష్కరించారు. ఐఐఐటిహెచ్ దేశంలో అత్యంత ప్రతిష్టాత్మక విద్యాసంస్థలలో ఒకటి. ఇది మేధావి విద్యార్థులకు కలల గమ్యం. చాలా తక్కువ సమయంలోనే అద్భుతమైన విద్యా, పరిశోధనలో గొప్ప పేరును సంపాదించింది. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలి అని ఆయన అన్నారు. ఆయన మాట్లాడుతూ... సైబర్ నేరాలు ప్రస్తుతం సంప్రదాయ నేరాల కంటే ఎక్కువయ్యాయని ,తెలంగాణలో నమోదవుతున్న పోలీసు కేసుల్లో వాటి శాతం గణనీయమని చెప్పారు. దేశవ్యాప్తంగా సైబర్ నేరాలు పెరుగుతున్నా, తెలంగాణలో వినూత్నత ప్రొయాక్టివ్ పోలీసింగ్ ద్వారా వాటిని 11% తగ్గించగలిగామని తెలిపారు. అంతేకాకుండా,దేశంలో ఆర్థిక నష్టాలు పెరుగుతుండగా,తెలంగాణలో సైబర్ మోసాల కారణంగా ఆర్థిక నష్టాలు 20% తగ్గాయని వివరించారు. ఈ కొత్త పరిశోధనా కేంద్రాలు అకడమిక్ సంస్థలు,స్టార్టప్లు, ఇన్నోవేటర్లకు ఉపయోగపడటమే కాకుండా,తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల పోలీసులకు కూడా మేలు చేస్తాయి అని ఆయన అన్నారు. శిఖా గోయల్ మాట్లాడుతూ...సైబర్ నేరం ప్రపంచంలోనే వేగంగా పెరుగుతున్న నేరం. ప్రపంచవ్యాప్తంగా సైబర్ మోసాల వలన 11.9 ట్రిలియన్ అమెరికా డాలర్ల నష్టం జరిగింది. ఇది అమెరికా,చైనాల తరువాత మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థతో సమానంగా ఉంది. 2024లో భారత్ ఒక్కసారిగా రూ. 24,000 కోట్ల నష్టం చవిచూసింది. తెలంగాణ వాటా రూ. 1,900 కోట్లు. ప్రతిరోజూ సగటున 250 కొత్త కేసులు, రూ. 5 కోట్లు నష్టాలు నమోదవుతున్నాయి అని అన్నారు. అయినా,తెలంగాణలో 11% తగ్గుదల నమోదైందని,దీని ద్వారా ఇన్నోవేషన్, సమన్వయంతో సైబర్ నేరాలను నియంత్రించ వచ్చని నిరూపితమైందని ఆమె తెలిపారు.

## మంత్రి శ్రీధర్ బాబుకి స్వాగతం పలికిన ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ..!





**నందిగామ, సెప్టెంబర్ 02(ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం చేగూర్ గ్రామం కన్హా శాంతి వనంలో జరిగే కార్యక్రమానికి విచ్చేసిన ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ లకు చేగూర్ గ్రామంలో ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్ ఘన స్వాగతం పలికారు.

## మా బి ఆర్ ఎస్ పార్టీ నేత ఆదేశాలను శిరసా వహిస్తాము

**కల్వకుంట్ల కవిత ని బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేయడం హర్శించదగిన విషయం**

**పార్టీకి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడిన పని చేసిన వారికి ఇదే గతి తప్పదు**



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 02 (ప్రజాజ్యోతి):** మా పార్టీ అధినేత తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తన కన్న బిడ్డ అయినా గాని పార్టీకి వ్యతిరేకంగా ఉంటే సస్పెండ్ చేయడం జరిగింది. ఇది చాలా మంచి పరిణామమని మేము భావిస్తున్నాము అయితే పార్టీలో ఉన్నత స్థాయిలో ఉన్నటువంటి వ్యక్తులు చాలా జాగ్రత్తగా మాట్లాడాలి వారి మాటలు ప్రజల పైన ప్రభావం చూపుతాయి కార్యకర్తల మనోభావాలు దెబ్బతింటాయి కావున కవిత ఈ మధ్యలో మాట్లాడిన తీరు బాగాలేదని పార్టీ వర్గాలు ఆలోచించి ఈరోజు పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరిగింది ఇట్టి విషయాన్ని శేర్లింగంపల్లి నియోజకవర్గం బి ఆర్ ఎస్ శ్రేణులు స్వాగతిస్తున్నాయి కావున ముందు ముందు ఎవరైనా పార్టీ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని బి ఆర్ ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఉపాధ్యక్షులుగా మిద్దెల మల్లారెడ్డి కోరడం జరుగుతుంది

## కూలడానికి సిద్ధంగా ఉన్న ఎస్సీ హాస్టల్

**ప్రమాదకరంగా ఉన్న ఎస్సీ హాస్టల్ ను సందర్శించిన**

**గ్రామ శాఖ కార్యదర్శి మిద్దె యాదయ్య అంకగళ్ళ కుమార్**



**మహేశ్వరం, సెప్టెంబర్ 02,(ప్రజా జ్యోతి)** కందుకూరు మండలం నేదునూరు గ్రామంలో స్థానిక సమస్యల లో భాగంగా ఎస్సీ హాస్టల్ కు సిపిఎం పార్టీ నేదునూరు గ్రామ శాఖ కార్యదర్శి మిద్దె యాదయ్య ఆధ్వర్యంలో వేల్లడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ కందుకూరు మండల కమిటీ సభ్యులు అంకగళ్ళ కుమార్ బుడ్డీరాపు శ్రీనివాస్ మాట్లాడుతూ నేదునూరు ఎస్సీ హాస్టలు శిథిలవస్థకు వచ్చిందని అన్నారు స్లాపు పెచ్చులు ఊడిపోయి వర్షాకాలం కాబట్టి వాటర్ కిందికి కారుతున్నాయని అన్నారు. వర్షాకాలం కాబట్టి పిల్లలు బిక్కుబిక్కుమంటూ ఉంటున్నారని సబ్బుల బిల్లు నాలుగు నెలలుగా రావడం లేదు అన్నారు. బాత్రూమ్లలో బ్లీచింగ్ పౌడర్ ఫినాయిల్ చల్లడం లేదు అన్నారు. కాంపౌండ్ వాల్ లోపలనే పెద్ద మురుగు గుంత ఉంది అన్నారు. చిన్నపిల్లలు వర్షాకాలం సీజన్ వ్యాధులు వస్తున్నాయని అన్నారు. ప్రతిరోజు పినాయిలీ బ్లీచింగ్ పౌడర్ చల్లాలి అన్నారు. సితిలవస్థలో ఉన్న హాస్టల్ బిల్డింగును కొత్తది సాంక్షన్ కోసం కలెక్టర్ మంత్రుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఉన్ని సాయిలు,మాజీ వార్డ్ సభ్యులు వంగూరు యాదయ్య, నాయకులు కే రాములు, ఎండి జాఫర్ బేగ్, బీ మైసయ్య, బి చెన్నయ్య, రాములు, కే శ్రీనివాస్, కొమ్ము శంకరయ్య, బొర్ర యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



## అమెరికాలో మున్నూరు కాపు మహాసభలో పాల్గొన్న మిరియాల రాఘవరావు





**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 02 (ప్రజాజ్యోతి):** అమెరికాలో గ్లోబల్ మున్నూరు కాపు మహాసభలో పాల్గొన్న మిర్యాల రాఘవరావు తెలుగు రాష్ట్రాలలో తమ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమ నిర్వాహకులు.. మనకుల పెద్దలు.. ఆపదలో ఉన్నవారికి అపదబంధవ్యుడు, కులం కోసం హర్నిశలు శ్రమించే నాయకులు.. మిర్యాల రాఘవ రావు. అమెరికా సంయుక్త రాష్ట్రాల పర్యాటనలో భాగంగా... అమెరికాలో వర్జినియా రాష్ట్రం లో జరిగిన గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ మహాసభ కి చీఫ్ గెస్ట్ గా అటెండ్ అవ్వడం జరిగింది. చీఫ్ గెస్ట్ కింద ఉన్న వారిలో మాజీ మంత్రి మాజీ పీసీసీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య,మాజీ కేంద్ర మంత్రి పల్లం రాజు, రచయిత ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్, సినీ యాక్టర్ గంగవ్వ, ప్రపంచ ప్రఖ్యాత మెజీషియన్ సామల వేణు తెలంగాణ మున్నూరు కాపు అధ్యక్షులు కొండ దేవయ్య, హాజరైనారు. ఈ సందర్భంగా గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ సావ నీరును కూడా విడుదల చేయడం జరిగింది ఎంతో వైభవంగా జరిగిన ఈ సభలో సాంస్కృతి కార్యక్రమాలు, వక్తల సలహా సంప్రదింపులు,కూచిపూడి జానపద గేయాలు నుంచి విభిన్న ప్రదర్శనలు జరిగాయి. సుమారు 1000 మంది పైగా అటెండ్ అయిన ఈ ఫంక్షన్ ఘనంగా జరిగింది. నిర్వాహకులు ప్రెసిడెంటు వెంకట్ పెద్ది కన్వీనర్,రజనీకాంత్ మరియు ప్రసాద్ మొదలగువారు ఈ సభని ఎంతో గొప్పగా నిర్వహించడం జరిగింది. అన్నిటికీ మించి ఆస్కార్ అవార్డు గ్రహీత సుభాష్ చంద్రబోస్ చక్కగా మాట్లాడి, మునురు కాపు ఫ్యామిలీ సందర్భంగా అందరు ఎంతో సంతోషాన్ని వక్తపరిచారు, ఈ కార్యక్రమం అంగరంగ వైభోగంగా నిర్వహించడం జరిగినది.

# వినాయక మండపాల వద్ద కట్టుదిట్టమైన తనిఖీలు..!

### సీపీ అవినాష్ మహంతి ఆదేశాల మేరకు భద్రతా చర్యలు

### కొందుర్గు ఎస్సై రవీందర్ నాయక్ నేతృత్వంలో పర్యవేక్షణ



**నందిగామ, సెప్టెంబర్ 02(ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం వినాయక నవరాత్రి ఉత్సవాలు శోభాయమానంగా కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి %శ్రా% ఆదేశాల మేరకు కొందుర్గు గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను స్థానిక ఎస్సై రవీందర్ నాయక్ తనిఖీ చేశారు.ప్రతి మండపం వద్ద ఏర్పాటు చేసిన వేదికలు, విద్యుత్ కనెక్షన్లు, భక్తుల రాకపోకల కోసం ఏర్పాటు చేసిన మార్గాలను ఆయన పరిశీలించారు. చిన్న తప్పిదం కూడా పెద్ద ప్రమాదానికి దారితీసే అవకాశం ఉండటంతో నిర్వాహకులకు భద్రతా చర్యలపై ప్రత్యేక సూచనలు చేశారు.

వినాయక మండపాల దగ్గర అగ్నిమాపక పరికరాలు తప్పనిసరిగా ఉంచాలని, విద్యుత్ వైర్లను సురక్షితంగా కప్పివేయాలని, లౌడ్ స్పీకర్లు అనుమతించిన సమయాలకే వినియోగించాలని ఆయన ఆదేశించారు. రాత్రి వేళల్లో కూడా పోలీసులు పర్యటిస్తూ ప్రజలలో భద్రతాభావం కలిగించాలని సూచించారు.ఈ సందర్భంగా ఎస్సై రవీందర్ నాయక్ మాట్లాడుతూ... "వినాయక నవరాత్రులు ప్రతి ఇంటిలో, ప్రతి గల్లీలో ఆనందోత్సాహాలతో జరుగుతాయి. భక్తులు ఎటువంటి భయం లేకుండా పూజల్లో పాల్గొనడానికి పోలీస్ శాఖ అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటోంది. నిర్వాహకులు కూడా పోలీసులు సూచించిన నియమాలను పాటిస్తే ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకపోవచ్చు" అన్నారు.స్థానిక ప్రజలు, యువత, నిర్వాహకులు పోలీసుల ఈ కృషిని ప్రశంసించారు. "ప్రతి మండపం వద్ద భద్రతా తనిఖీలు జరపడం వల్ల మాకు నమ్మకం కలిగింది.

పిల్లలతో సహా కుటుంబసభ్యులు స్వేచ్ఛగా వినాయకుని పూజలకు రావచ్చు" అని కాలనీవాసులు అభిప్రాయపడ్డారు.

ప్రతి సంవత్సరం కంటే ఈసారి మరింత కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టడం గమనార్హం. ట్రాఫిక్ రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రూట్ మ్యాప్‌లను రూపొందించి, వాలంటీర్ల సహకారంతో భక్తుల రద్దీని నియంత్రించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు.కొందుర్గులోని వినాయక మండపాల వద్ద పోలీసులు అప్రమత్తంగా ఉండటం, ఎస్సై రవీందర్ నాయక్, బలస్వామి, సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించడం వల్ల స్థానిక భక్తుల్లో విశ్వాసం పెరిగింది. వినాయక నవరాత్రులు శాంతియుతంగా, విజయవంతంగా జరగాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు.

## గణేష్ నవరాత్రులను ప్రజలందరూ ప్రశాంతంగా జరుపుకోవాలి



కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

### మైలార్దేవుపల్లి డివిజన్ వివిధ కాలనీలలో గణనాథులకు పూజలు చేసిన కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 02 (ప్రజా జ్యోతి)** గణేష్ నవరాత్రులను ప్రజలందరూ ప్రశాంతంగా జరుపుకోవాలని మైలార్దేవుపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోనీ మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి విలేజ్, ప్రగతి కాలనీ, బృందావన్ కాలనీ, హౌసింగ్ పలు ప్రాంతాల్లో వినాయక నవరాత్రు ఉత్సవాలలో భాగంగా విఘ్నేశ్వరుడి ప్రత్యేక పూజ మరియు అన్నదానం కార్యక్రమంలో మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఘ్నేశ్వరుని చల్లని ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని ప్రజలందరూ జీవితాంతం సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అదే విధంగా నిమజ్జనానికి వినాయకులను తరలిస్తున్న మండప నిర్వాహకులకు తగిన జాగ్రత్తలు, సూచనలను తెలియజేశారు. ప్రజలందరూ అధికారులను అన్ని విధాల సహకరించాలని తెలిపారు. ప్రజలందరూ పండుగను శాంతియుత వాతావరణంలో ఆనందంగా పండుగను జరుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల అసోసియేషన్ నాయకులు, కాలనీ యువకులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల భరతనాట్య ప్రదర్శనను సన్మానించిన బేరి రామచందర్ యాదవ్



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 02 (ప్రజాజ్యోతి):**
సిరి లింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీలో ఏకదంతా వినాయక మండపం ప్రాంగణంలో చిన్నారులు భరతనాట్యం ప్రదర్శన.భరతనాట్య గురువు రేఖ శిష్యులు తొలిసారి గజ్జ కట్టి గణనాథుని దగ్గర ఘనంగా ప్రదర్శన ఇచ్చినారు. వారికి బీసీ ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్ ఘనంగా సన్మానించారు. పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకొని వాళ్లని క్రమశిక్షణ గల పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత తల్లిదండ్రులు మరియు గురువుల మీద ఉంటది.కాబట్టి ప్రతి ఒక్కరు పిల్లల పట్ల తగు జాగ్రత్తలు తీసుకొని వాళ్లని సమాజంలో మంచి పౌరులుగా తీర్చిదిద్దేయాలని కోరారు.ఈ చిన్నారులు భరతనాట్యం నేర్చుకొని మునుముందు పెద్దపెద్ద ప్రదర్శనలు ఇవ్వాలని అన్నారు.ఈ చిన్నారులు జిల్లా రాష్ట్ర దేశస్థాయిలో ప్రదర్శనలు ఇచ్చి తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తేవాలని ఆశీర్వదించారు బేరి రామచందర్ యాదవ్.పిల్లలతో భరతనాట్యం ప్రదర్శన చేయించిన, జిట్టా సుధాకర్ రెడ్డి,శిరీష గార్ల పుత్రిక -సాయి అనన్య రెడ్డి పుట్టి నాగేశ్వరరావు, ధనలక్ష్మి పుత్రిక హస్విత గురువు రేఖ కి అమ్మమ్మ జయ రెడ్డి, శ్రీలతపుష్ప రెడ్డి,చిట్టెమ్మ లాల్ రెడ్డి, రాధా రాణి రెడ్డి,సత్తెమ్మ,గంగమ్మ, అభినందనలు తెలియజేశారు.అసోసియేషన్ సభ్యులు యువజన నాయకులు మోహనా చారి కుటుంబ సభ్యులు గణనాధునికి ఘనంగా పూజలు,బేరి శ్రీనివాస్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, డీజే భవన్,రాజు,అశోక్, సాయిచంద్, సలీం,భేరి చంద్రశేఖర్ యాదవ్, వెంకన్న,కాలనీ పెద్దలు మహిళా సోదరులు యువజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని చిన్నారులకు చప్పట్లతోని హర్ష ధనులతో ఆశీర్వదించారు.